జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 26 ఆగస్టు 2026 | సంపుటి : 17 | సంచిక :38 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## గణేష్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** సైబరాబాద్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సైబరాబాద్ పోలీసుల సమన్వయ సమావేశం. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా,సురక్షితంగా నిర్వహించేందుకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,పోలీసు అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఈ రోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించారు.

## ఎస్ఐఆర్‌పై వార్డు సభలు.. పోలింగ్ కేంద్రాల వారీగా విచారణలు

### ఆదిభట్ల సర్కిల్--15 పరిధిలో 27 నుంచి సెప్టెంబర్ 12 వరకు నిర్వహణ

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)** ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఆదిభట్ల సర్కిల్--15 పరిధిలో ఈ నెల 27వ తేదీ నుంచి వార్డు సభలు, పోలింగ్ కేంద్రాల వారీగా విచారణలు నిర్వహించనున్నట్లు ఆదిభట్ల సర్కిల్-15 డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్, పరిధిలోని సంబంధిత వార్డు కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఆయా ప్రాంతాలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు), అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు వార్డు సభల్లో పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి సహకరించాలని అధికారులు కోరారు.




## పసుమాములలో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు




**అబ్దుల్లాపూర్‌మెట్టు, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్‌మెట్టు మండలం పసుమాముల గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి బోనాల జాతరను పురస్కరించుకొని యువ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు.ఫలహారం బండి ఊరేగింపు ఈ జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయ పద్ధతుల్లో ఫలహారాలను అలంకరించి బండిపై ఏర్పాటు చేసి, భక్తుల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లారు. డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాలు, భక్తుల నినాదాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువత సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడంతో ఊరేగింపు కన్నులపండువగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి హాజరై ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్నారు.

## న్యూ శాంతి నగర్ కాలనీ లో విస్తృతం గా పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ శాంతి నగర్ కాలనీలో సమస్య లను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు.మంగళవారం ఉప్పల్ డివిజన్లోని న్యూ శాంతి నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి న్యూ శాంతి నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకు వచ్చారు.కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ని కోరారు.





# డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలి

ఎస్సీ, ఎస్టీల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాం

చేవెళ్ల కెవిఆర్ గ్రౌండ్ నుంచే ప్రభుత్వానికి ప్రజా సంక్షేమ సంఘం డిమాండ్



**చేవెళ్ల, ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు డిమాండ్ చేశారు. డిక్లరేషన్ ప్రకటించిన చేవెళ్ల కె.వి.ఆర్ గ్రౌండ్ నుంచే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. హామీలను ప్రకటనలకే పరిమితం చేయకుండా కాలపరిమితితో కూడిన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అన్నారు. అంబేద్కర్ అభయహస్తం హామీని అమలు చేసి అర్హులైన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించాలని కోరారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేద కుటుంబాలకు స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లను బలోపేతం చేసి యువత, మహిళలు, నిరుద్యోగులు, చిన్న వ్యాపారులకు రుణాలు, శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన గూడాలు, తండాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం, డ్రైనేజీ, రవాణా వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉన్నత, వృత్తి విద్యతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన అవకాశాలు కల్పించి యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుని ఆక్రమణలను అరికట్టాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల మైదానంలో ప్రకటించిన డిక్లరేషన్ ఆశయాలను ప్రభుత్వం గౌరవించి హామీలన్నింటినీ సంపూర్ణంగా అమలు చేయాలని ఆంజనేయులు కోరారు. ఎస్సీ, ఎస్టీల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ప్రజా సంక్షేమ సంఘం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏర్పుల మల్లేష్ సామాజికవేత్త సామ జైపాల్ రెడ్డి, ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, కార్యదర్శి చొక్కంపేట చంద్రశేఖర్, నాయకులు షాబాద్ ప్రవీణ్, యువ నాయకులు శేఖర్, మహేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బేగరి మహేష్, ప్రజా సంఘాల నాయకులు దేశమళ్ల కృష్ణ, ఆలూరు రాజు, తలారి శ్రీనివాస్, కుబురాన్ నరేష్, తాళ్లపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని

పాత తాండూరు రైల్వే బ్రిడ్జి పనులను పూర్తి చేయాలి

వంతెన నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

రైల్వే వంతెన నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే






**తాండూరు ఆగస్టు 25 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణం పాత తాండూరు రైల్వే వంతెన నిర్మాణ పనుల పురోగతిని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మంగళవారం రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఇబ్బందులకు గురవుతున్న పాత తాండూరు రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనులను అనుకున్న సమయంలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పనులు ఏ స్థాయిలో ఉన్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న రైల్వే వంతెన నిర్మాణ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు, కాంట్రాక్టర్లు తగిన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. నిర్మాణంలో భాగంగా ఇండ్లు కోల్పోయిన ప్రజలు అలాగే ఆస్తి నష్టం కలిగిన వారికి ప్రభుత్వం ద్వారా డబుల్ బెడ్ రూం, ఇందిరమ్మ ఇండ్లతో పాటు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేస్తామన్నారు. బ్రిడ్జి పనులు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని చెప్పారు. అంతే కాకుండా రైల్వే గేట్ వద్ద వాహనాల రద్దీ కూడ తగ్గుతుందని తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు తదితర పనులను సమన్వయంతో చేపట్టాలని సూచించారు. వంతెన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు , కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పాత తాండూరు ప్రజల అవసరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని పనులు వేగవంతం చేయాలని సూచించారు. వంతెన పనులు పూర్తి అయితే పాత తాండూరు ప్రాంతంలో రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్ అండ్ బి , మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు, నాయకులు ఉన్నారు.

# ఆగస్టు 27న పరిగి నియోజకవర్గంలో గ్రామ సభలు, వార్డు సభలు

ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు -- ఎన్నికల నమోదు అధికారి



**పరిగి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంలో భాగంగా ఈ నెల 27న పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 305 పోలింగ్ కేంద్రాల్లో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించనున్నట్లు ఎన్నికల నమోదు అధికారి తెలిపారు. చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, తెలంగాణ జారీ చేసిన ఆదేశాల మేరకు పరిగి, పూడూర్, దోమ, కుల్కచర్ల, చౌడాపూర్, మహమ్మదాబాద్, గండీడ్ మండలాలతో పాటు పరిగి మున్సిపాలిటీ పరిధిలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ భవనాల్లో గ్రామ సభలు, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో వార్డు సభలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ముసాయిదా ఓటర్ల జాబితాలోని పేర్లను బహిరంగంగా చదివి వినిపించనున్నారు. జాబితాలో పేరు లేని అర్హులైన భారతీయ పౌరులను గుర్తించి వారి వివరాలను నమోదు చేయనున్నారు. అలాగే 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే యువతను గుర్తించి, వారి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చేందుకు అవసరమైన దరఖాస్తులు సమర్పించాలని సూచించనున్నారు. ఓటర్ల వివరాల్లో పేర్లు, వయస్సు, చిరునామా తదితర అంశాల్లో తప్పులు ఉంటే వాటి సవరణకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అనర్హులైన ఓటర్లపై అభ్యంతరాలు తెలిపేందుకు కూడా అవకాశం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు, ధ్రువీకరణ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఎల్వో సూపర్వైజర్లు, బీఎల్వోలు ముసాయిదా ఓటర్ల జాబితాను ముందుగానే సిద్ధంగా ఉంచుకుని, గ్రామ సభలు, వార్డు సభల్లో ఓటర్ల పేర్లను క్రమపద్ధతిలో చదివి వినిపించాలని ఆదేశించారు. పేరు లేని అర్హులైన ఓటర్లు, వివరాల్లో తప్పులు ఉన్న ఓటర్లు, అనర్హులైన ఓటర్లను గుర్తించి సంబంధిత ఫారాలు సమర్పించే విధానంపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఫారం-6, ఫారం-7, ఫారం-8తో పాటు డిక్లరేషన్ ఫారాల సమర్పణ విధానాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామ సభలు, వార్డు సభలకు సంబంధించిన ప్రొసీడింగ్స్, హాజరు వివరాలు, ఫోటోగ్రాఫిక్ ఆధారాలను సక్రమంగా నమోదు చేసి భద్రపరచడంతో పాటు, సంబంధిత రికార్డులను బీఎల్వో రిజిస్టర్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఏఈఆర్వోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాల్లో గ్రామ సభలు, వార్డు సభలు సక్రమంగా నిర్వహించబడేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించి, అర్హులైన ప్రతి పౌరుడు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్వహణకు సంబంధించిన అన్ని రికార్డులు, ఫోటోగ్రాఫిక్ ఆధారాలు భద్రపరచబడినట్లు నిర్ధారించాలని పేర్కొన్నారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా అన్ని శాఖల అధికారులు, బీఎల్వోలు సమన్వయంతో పనిచేయాలని ఎన్నికల నమోదు అధికారి సూచించారు.

# పేదల పైన ప్రతాపం ఏమిటి!

అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోలేదు

మున్సిపల్ అధికారుల తీరును తప్పుబడిన ప్రజా సంఘాలు



**తాండూరు ఆగస్టు 25 ప్రజా జ్యోతి :-** తాండూర్ మున్సిపల్ అధికారులు పేద కుటుంబాల పైన ప్రతాపం చూపడం ఏమిటని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ, తెలంగాణ రక్షణ సేన నాయకులు మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. మంగళవారం రోజు తాండూరు పట్టణం లోని సాయిపూర్ 9వ వార్డ్ లో నివసిస్తున్న హరిజన నరేష్ శిరీష కుటుంబం గత కొన్ని సంవత్సరాలుగా నివసిస్తూ ఉన్నారు. ఇంటి ముందర ఉన్న ఖాళీ స్థలంలో జీవనోపాధి కోసం పెంచుకున్న పశువుల కోసం తాత్కాలిక గా రేకుల షెడ్డులు నిర్మించుకున్నారు. దీంతో మున్సిపల్ టీపీవో ( టౌన్ ప్లానింగ్ అధికారి) మున్సిపల్ సిబ్బందితో వచ్చి ఎవ్వరు లేని సమయంలో జేసీబీ తో పశువుల కోసం వేసుకున్న షెడ్డును తొలగించడం సబబు కాదని చెప్పారు. నరేష్,శిరీష దంపతులు మున్సిపల్ అధికారులకు ఎంత చెప్పినా కూడ వినిపించుకోలేదని ఆవేదన వ్యక్తపరిచారు . మున్సిపల్ అధికారులు తీసుకువచ్చిన జేసీబి కి అడ్డంగా నిలబడి టీపీవో కాళ్ళ పైన పడిన కనికరించకుండా వాళ్ళని పక్కకు తోస్తూ పశువులకు వేసుకున్నటువంటి షెడ్డు ని పక్కకు తొలగించారని ఆవేదన వ్యక్తపరిచారు. శిరీష బుల్డోజర్ కు అడ్డుగా వచ్చి పట్టుకోగా టీపీవో పక్కకు తోసేసి రేకుల షెడ్డు ని జేసిబి తో తొలగించినట్లు చెప్పారు. నరేష్ అనే వ్యక్తి షెడ్డు లోపటికి వెళ్లి నన్ను చంపి వేసి నా షెడ్డు కూల్చాలని వేడుకున్నట్లు చెప్పారు. నరేష్,శిరీష కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పార్వ అశోక్, ప్రధాన కార్యదర్శి మహేష్, అధికార ప్రతినిధి ధనుష్,రాములు స్థానిక పెద్దలు తదితరులు ఉన్నారు

# అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు

సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన



**శేరిలింగంపల్లి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాల్లో ఉన్న భవనాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను ముమ్మరం చేసింది. సీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం మూడు జోన్లలో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టారు.ఈ చర్యల్లో భాగంగా మొత్తం 17 అనధికార నిర్మాణాలను కూల్చివేశారు.ఇందులో శేరిలింగంపల్లి జోన్‌లో 7, కూకట్‌పల్లి జోన్‌లో 2, కుత్బుల్లాపూర్ జోన్‌లో 8 నిర్మాణాలు ఉన్నాయి. కూల్చివేత చర్యలతో పాటు, గుర్తించిన అనధికార నిర్మాణాలకు సంబంధించి 11 యుసి నోటీసులు జారీ చేశారు.అలాగే, ప్రజావాణి వినతులు, అధికారులు క్షేత్రస్థాయిలో నిర్వహించిన తనిఖీల ద్వారా మొత్తం 54 అనధికార నిర్మాణాలను గుర్తించారు.అనధికార నిర్మాణాలను ప్రారంభ దశలోనే గుర్తించి, సకాలంలో అవసరమైన చర్యలు చేపట్టే విధంగా గుర్తింపు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తున్నారు.అనధికార నిర్మాణాలపై ప్రతిరోజూ క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేపట్టి, వాటిని గుర్తించడం, నిబంధనల ప్రకారం సకాలంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు తీసుకోవడం కోసం సంబంధిత టౌన్ ప్లానింగ్,ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు.భవన నిర్మాణ నిబంధనల అమలును బలోపేతం చేయడంతో పాటు, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ మూడు జోన్లలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను సీఎంసీ నిరంతరం పర్యవేక్షించనుంది.

# శాస్త్రీయ సాగుతోనే అధిక దిగుబడులు

వరి, కంది పంటల్లో సస్యరక్షణపై క్షేత్రస్థాయి ప్రదర్శనలు





**చేవెళ్ల, ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబిస్తూ పంటలకు సమతుల్య పోషకాలు అందించి, సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ సహాయ సంచాలకులు బి. సురేష్‌బాబు సూచించారు. రైతులకు సస్యరక్షణ, పోషక యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఆత్మ--చేవెళ్ల సౌజన్యంతో ఆయన ఆధ్వర్యంలో చేవెళ్ల మండలంలోని ఆలూరు, చేవెళ్ల, మల్కాపూర్ గ్రామాల్లో వరి, కంది పంటల్లో క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల పొలాల్లో పంటలను పరిశీలిస్తూ తెగుళ్ల, వ్యాధుల నివారణ, సమగ్ర సస్యరక్షణ, పోషక యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. సాంప్రదాయ పద్ధతులతో పాటు శాస్త్రీయ సాగు విధానాలను పాటించాలని సూచించారు. నేల స్వభావాన్ని బట్టి ఎరువులను వినియోగిస్తూ పంటలకు అవసరమైన పోషకాలను సమతుల్యంగా అందించాలని తెలిపారు. సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా తెగుళ్లు, వ్యాధుల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించవచ్చని ఏ ఓ శంకర్ లాల్ పేర్కొన్నారు. వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు పి. బాలకోటేశ్వరరావు, వి. మౌనిక, ఎం. ప్రతిభ, ఎ. గాయత్రి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# వన్ వార్డ్ ఎవరీ డే మదీన్‌గూడ, హాఫీజ్‌పేట్ వార్డుల్లో పౌర సమస్యల సమీక్ష

ఎమ్మెల్యే గాంధీ, సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన





**శేరిలింగంపల్లి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్,ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్, మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి శేరిలింగంపల్లి జోన్,మియాపూర్ సర్కిల్ పరిధిలో మదీన్‌గూడ హాఫీజ్‌పేట్ వార్డులను సందర్శించి, ఆర్ డబ్ల్యూ ఏ ప్రతినిధులు స్థానిక ప్రజలతో సమావేశమై పౌర సమస్యలు,స్థానిక అవసరాలను సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రజలు సీసీ,బీటీ రోడ్ల అవసరం,రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ,యుజీడి,స్టార్మ్ వాటర్ సమస్యలు, నీటి నిల్వ సమస్యలు,వీధి దీపాలు మరియు విద్యుత్ పనులు,పార్కుల అభివృద్ధి మరియు ప్రజా సౌకర్యాలు, ట్రాఫిక్,పాదచారుల రాకపోకలు, ఆక్రమణలు,ఆక్రమంగా వ్యర్థాలను వేయడం, అలాగే కమ్యూనిటీ హాల్,శ్మశాన వాటికలు సంబంధించిన పనులు వంటి అంశాలను ప్రస్తావించారు.ప్రజలు లేవనెత్తిన సమస్యలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ,గుర్తించిన పనులను ప్రాధాన్యతతో చేపట్టి, సకాలంలో చర్యలు,తదుపరి చర్యలు ఉండేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై, వార్డు స్థాయి పౌర సమస్యల పరిష్కారానికి సమన్వయంతో చర్యలు చేపడుతున్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ సర్కిల్ ఆర్బీ నగర్ లో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని మొక్కలు నాటారు



**రాజేంద్రనగర్, ఆగష్టు 25 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ కొత్వాల్ గూడ ఆర్.బి నగర్ కాలనీలో మంగళవారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి రాజన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటం మనందరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్క ను కంటికి రెప్పల కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు హరితహారం వనం లాంటి కార్యక్రమం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శంషాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్,కొత్వాల్ గూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి శేఖర్ ముదిరాజ్,నాయకులు గణేష్ గుప్తా, మహేందర్ రెడ్డి,సంజయ్ యాదవ్,మండల అధ్యక్షులు మహేందర్, కాలనీ అధ్యక్షులు విజయ్ కుమార్, కొత్త యాదగిరి రెడ్డి, వెంకట్ రెడ్డి ,ప్రభాకర్, బుచ్చి రెడ్డి, నరేందర్ గౌడ్, కర్ణాకర్ గౌడ్, నరేందర్, వై.కుమార్, యాదగిరి రెడ్డి, గాజుల సురేష్, వెంకట్ రెడ్డి, పరందాములు, రవి, భాను, జనార్దన్ రెడ్డి, అమరేందర్ చారి, కార్తీక్ గౌడ్, సుధాకర్, అశోక్ యాదవ్,శ్రీధర్, సాయి గౌడ్, శేఖర్ గౌడ్, పాల్సన్ టి.సాయి కుమార్, బంటి, సుబాష్, వెంకట్ రావు, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్



**శంకర్ పల్లి: ఆగస్టు 25( ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మండలం పర్వేద గ్రామంలో మంగళవారం వన మహోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా పర్వేద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కూడా సర్పంచ్ సురేందర్ గౌడ్ మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తులు : ఇఎస్ఎస్ నారాయణ మాస్టర్

**హైదరాబాద్, ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి) :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయ రత్న రాష్ట్రస్థాయి, అక్షర బ్రహ్మ పురస్కారాలు-2026 ఎంపికకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ డా.ఇ.ఎస్.ఎస్. నారాయణ మాస్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.



విద్యా బోధనతో పాటు సాహిత్య, సాంస్కృతిక, కళలు, క్రీడలు, యోగా రంగాల్లో సేవలందిస్తున్న ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. విద్యార్హతలు, బోధన-శిక్షణ అనుభవాలు, సర్టిఫికెట్లు, ఫొటోలు, పత్రికా క్లిప్పింగ్స్, గతంలో పొందిన అవార్డుల వివరాల జిరాక్స్ కాపీలతో పాటు మూడు పాస్‌పోర్టు సైజు ఫొటోలను జతచేసి ఆగస్టు 28 లోపు పంపించాలని కోరారు. దరఖాస్తులను 'ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకాడమీ', డోర్ నెం. 1-20-164, గోకుల్‌నగర్, వెంకటాపురం, పోస్టు: తిరుమలగిరి, సికింద్రాబాద్-15 చిరునామాకు పంపించాలని తెలిపారు. అవార్డుల ప్రదానోత్సవం సెప్టెంబర్ 6న హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇతర పూర్తి వివరాలకు ఫోన్ : 9652347207ను సంప్రదించాలని తెలిపారు.

## హరితహారంలో నాటిన ప్రతి మొక్కను కాపాడాలి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించి, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం వికారాబాద్ ఎల్లమ్మగుడి ఆవరణలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అటవీ శాఖ అధికారులు రత్నాకర్ జహోర్, విశాల్ బట్టు తదితరులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. మొక్కలు నాటేందుకు అనువైన ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ప్రజలు, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థల భాగస్వామ్యంతో హరితహారాన్ని విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం, ట్రీ గార్డులు ఏర్పాటు చేయడం, వాటి పెరుగుదలను పర్యవేక్షించడం వంటి చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.హరితహారంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అటవీ సంరక్షణాధికారి (అభివృద్ధి) మరియు డైరెక్టర్ జనరల్, డాక్టర్ రత్నాకర్ జౌహరి, జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా, జిల్లా అటవి శాఖ అధికారి విశాల్ బత్తుల, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి, 23 వ వార్డు కౌన్సిలర్ విశ్వనాథం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు

## భూసేకరణ పరిహారం చెల్లింపులు వేగవంతం చేయాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** సాగునీటి ప్రాజెక్టుల కోసం చేపట్టిన భూసేకరణలో అర్హులైన భూ యజమానులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, ఆహార-పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ అనుమతులపై సమీక్షించారు. అర్హతలను పరిశీలించి జిల్లాల వారీగా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసి, నిబంధనల ప్రకారం త్వరగా పరిహారం చెల్లించాలని సూచించారు. ఈ ఏడాది భూసేకరణ పరిహారం కోసం ప్రభుత్వం సుమారు రూ.6 వేల కోట్లను విడుదల చేయనున్నందున, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ప్రతి కేసుకు టోకెన్ నంబర్ కేటాయించి చెల్లింపులు పారదర్శకంగా చేపట్టాలని, పీడీ ఖాతాల్లో ఉన్న నిధులను వెంటనే భూ యజమానులకు చెల్లించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి పరిహారం, పునరావాసం కల్పించడంతో పాటు అటవీ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటాచారి, వ్యవసాయ శాఖ అధికారి కవిత, సీపీఓ వెంకటేశ్వర్లు, నఫీజ్ ఫాతిమా, భూసేకరణ, నీటిపారుదల శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెంజర్ల లో ఘనంగా వనమహోత్సవం

పాఠశాలల్లో మొక్కలు నాటిన ఎంపీడీవో సిహెచ్ అరుంధతి

నూతన ఎంపీఓ స్వాతిని సన్మానించిన

సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్





**కొత్తూరు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** వనమహోత్సవంలో భాగంగా కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో సిహెచ్ అరుంధతి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ప్రాంగణాల్లో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులకు మొక్కల ప్రాధాన్యాన్ని వివరించారు.చెట్లు మానవాళి మనుగడకు అత్యంత అవసరమని ఎంపీడీవో సిహెచ్ అరుంధతి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సర్పంచ్ జగన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి గౌస్,ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి, వార్డు సభ్యులు రాముట్ల రాములు,ఆకనపల్లి మాధవి, ఆర్బాస్,కే మైబుజ్జి,జైపాల్, ప్రధాన ఉపాధ్యాయులు రఘుపతి రెడ్డి,అంగన్వాడీలు ఇందిరమ్మ,జ్యోతి,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ప్రసన్న లత,మోనాలిసా, గ్రామస్తులు సహదేవ్,శేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాంచేరిలో వనమహోత్సవం

మొక్కలు నాటి సంరక్షించాలి

సర్పంచ్ పులుమామిడి అశోక్



**చేవెళ్ల ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని నాంచేరి సర్పంచ్ అశోక్ పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో భాగంగా మంగళవారం ఇంద్రారెడ్డినగర్‌లో మొక్కలు నాటారు. అనంతరం రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పొదలను జేసీబీతో తొలగించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూర్ణచందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి..

ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్.





**శంకర్ పల్లి: ఆగస్టు 25( ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ అధికారి వి. ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం శంకర్ పల్లి మండలం దొంతంపల్లి గ్రామంలో జరిగిన మాస్ ప్లాంటేషన్ లో భాగంగా జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు. అనంతరం మండలంలోని మహాలింగాపురం గ్రామంలో రూట్ మ్యాప్ హార్వెస్టింగ్ ప్లాంట్ జలసిరి కార్యక్రమంలో భాగంగా నిర్మాణం చేయుటకు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీటీవో మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ ముందు, రైతులు తమ ఖాళీ స్థలాలలో మొక్కలను నాటాలన్నారు. భావితరాలకు ఈ మొక్కలు పెద్ద చెట్లుగా పెరిగి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. చెట్లు ఉంటేనే వర్షాలు బాగా కురుస్తాయని చెప్పారు. రూట్ మ్యాప్ హార్వెస్టింగ్ ప్లాంట్ జలసిరి తో భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో దొంతాన్పల్లి సర్పంచ్ మహమ్మద్ అబ్దుల్ అజీజ్, మహాలింగాపురం సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి, ఏపీవో నాగభూషణం, ఆయా గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధే లక్ష్యం.. ప్రజల ఆరోగ్యమే ధ్యేయం

సొంత ఖర్చులతో ఏళ్ల నాటి చెత్త తొలగింపు

ఇక చెత్తను చెత్తబండిలోనే వేయాలి

కౌన్సిలర్ కృష్ణ నాయక్





**చేవెళ్ల, ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** వార్డు అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నట్లు 17వ వార్డు కౌన్సిలర్ కృష్ణ నాయక్ తెలిపారు. వార్డులో ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తను తన సొంత ఖర్చులతో తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. దీంతో చాలాకాలంగా అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతం పరిశుభ్రంగా మారింది. చెత్త పేరుకుపోవడంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. కాలనీలో ప్రతిరోజూ చెత్త బండి వస్తున్నందున ఇకపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చెత్త బండిలోనే వేయాలని కాలనీ వాసులకు సూచించారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కరెంట్ ఆఫీస్ రంగారెడ్డి కాలనీ కమాన్ వద్ద చెత్త వేయొద్దని నోటీసు బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ కొందరు పట్టించుకోకుండా చెత్త వేయడం బాధాకరమన్నారు. ఇకనైనా కాలనీవాసులు బాధ్యతగా వ్యవహరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చేందుకు కృషి చేస్తానని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తనవంతు సహకారం అందిస్తానని కౌన్సిలర్ కృష్ణ నాయక్ స్పష్టం చేశారు.

## లక్ష్యం అధిగమించేలా అంతా మొక్కలు నాటుదాం

ఎంపీడీవో రాధారాణి

4,715 మొక్కలు నాటిన అధికారులు ప్రజాప్రతినిధులు

**యాచారం, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వనమహోత్సవంలో బాగంగా ఎంపీడీవో రాధా రాణి ఆధ్వర్యంలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. 24 గ్రామాల్లో 283 మంది పాల్గొని అనుకూలమైన అన్ని ప్రదేశాల్లో కూడళ్లలోనూ విస్తృతంగా 4,715 మొక్కలు నాటారు. అవెన్యూ, కమ్యూనిటీ, బండ్, హార్టికల్చర్ ప్లాంటేషన్ లలో, రహదారుల వెంట, చెరువు కట్టలపై, ప్రభుత్వ కమ్యూనిటీ స్థలాల్లో, పాఠశాలల పరిసర ప్రాంతాల్లో, అనువైన అన్ని ప్రదేశాల్లో మొక్కలు నాటినట్లు చెప్పారు. పచ్చదనం మరింత సంతరించుకునేలా లక్ష్యాన్ని అధిగమించేలా మరిన్ని మొక్కల్ని నాటాలని చెప్పారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, వాటి మనుగడకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సిబ్బంది, గ్రామాల్లోని ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అర్హులైన అందరికి ఓటు హక్కు ఉండాలి

**50 వేల ఓటర్ల జాబితాను పునర్ పరిశీలించాలి**

**బిఎల్ఏ ల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బీఎంర్**






**తాండూరు ఆగస్టు 25 ప్రజా జ్యోతి :-** తాండూరు నియోజకవర్గంలో జరుగుతున్న ఓటర్ల జాబితా (సర్ ) ప్రక్రియలో భాగంగా అర్హులైన అందరికీ కూడా ఓటు హక్కును కలిగి ఉండే విధంగా బిఎల్ ఎ లు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సూచించారు. మంగళవారం రోజు తాండూరు పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ హల్ నందు సర్ నియోజకవర్గ కన్వీనర్ కరణం పురుషోత్తం రావ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల ( బి ఎల్ ఎ) ల సర్ ఫేస్ ×× పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్ ఫేస్ ××లో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు నమోదు అయ్యేలా బిఎల్ఎ లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోను అర్హులైన ఓట్లు తొలగిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇప్పటి వరకు తాండూరు నియోజకవర్గంలో సరైన ఆధారాలు లేకపోవడం ఓటు హక్కు కల్గిన వ్యక్తి అందుబాటులో లేకన అనే దానిపై దాదాపు 50 వేల ఓటర్లకు నోటీసులు అందాయన్నారు. వారందరు తప్పకుండా వివరణ ఇచ్చే విధంగా బిఎల్ఎ లు చూసుకోవాలన్నారు. నోటీసుల విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే మమ్మల్ని సంప్రదించాలన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధార సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సర్ కన్వీనర్ పురుషోత్తం రావు, పార్లమెంట్ ఇంచార్జి జగదీశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, ఏఎంసి చైర్మన్ వడ్డే శ్రీనివాస్, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, సర్ కొడంగల్ కో ఆర్డినేటర్ మల్లేశ్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని వివిధ బూత్‌ల బిఎల్ఎలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగస్టు 27 న ఉద్యోగ-- పెన్షనర్ల చలో ఇందిరాపార్క్ మహాధర్నా

మన ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆధ్వర్యంలో ఆగస్టు 27న రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నా నిర్వహించబడుతుంది.

హైదరాబాద్ జిల్లాలోని వివిధ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు అందర్నీ కలిసి మరో ఉద్యమానికి రావాలని చెప్పి పిలుపునిచ్చిన. టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్. ఈరోజు మీద డిపార్ట్మెంట్లో ఐటిఐ మల్లెపల్లి క్యాంపస్. ఐ ఎన్ పి ఆర్ డిపార్ట్మెంట్. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్. ఆర్ అండ్ బి. ఆర్టిఏ ఖైరతాబాద్. వాటర్ వర్క్స్ చలో ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ కార్యక్రమంలో భాగంగా ప్రచార కార్యక్రమం

**మన ప్రధాన డిమాండ్లు:**

2వను వెంటనే అమలు చేయాలి.

పెండింగ్‌లో ఉన్న 6 ణూ వెంటనే విడుదల చేయాలి.

రద్దు చేసి వ్రూను పునరుద్ధరించాలి.



నూతన జునూను సమర్ధవంతంగా అమలు చేయాలి.

ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమంలో ఎఖ్ఎ అధ్యక్షుడు గండూరి వెంకటేశ్వర్లు. ఎంప్లాయ్మెంట్ డిపార్ట్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు వ్రా. శ్రీనివాస్. భీమ్ సింగ్. పేరయ్య యాదవ్. గోపాల్ కృష్ణ. మహమ్మద్ అబ్దుల్ ఖాదర్. నిరంజన్ రెడ్డి. గౌతమ్. వెంకటరమణ. రవీందర్ కుమార్. తదితరులు పాల్గొన్నారు అలాగే సంఘాల రాష్ట్ర నాయకులు హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగే రాష్ట్రస్థాయి మహాధర్నాలో పాల్గొని మన ఐక్యతను చాటాలని విజ్ఞప్తి.

ఐక్యంగా నిలబడదాం... ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం... మన హక్కులు మనమే సాధించుకుందాం.?

ఇట్లు,,

# పాలమాకులలో భూవివాదం

**ఇరు వర్గాల మధ్య ఘర్షణ**

**పరస్పరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**రౌడీలతో బెదిరించి తన భూమి ఆక్రమణ, తనపై దాడి**

**పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు**

**పాలమాకుల గ్రామ మాజీ ఎంపీటీసీ భర్త గుడాల కృష్ణ గౌడ్**





**రాజేంద్రనగర్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలోని సర్వేనెంబర్ 76 లో ఉన్న ప్లాట్ విషయంలో ఇరువు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ప్లాటు తనదంటే తనదంటూ పరస్పరం ఇరువురుగాలు శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్నాయి.

**ప్లాట్ యజమాని గూడాల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ**

తాను 1983 సంవత్సరంలో వన్నె కరుణమ్మ వద్దనుండి 1.08 గుంటల భూమిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అప్పటినుండి ఆ భూమిని తాను కాంపౌండ్ వాల్ నిర్మించుకొని తన ఆధీనంలో ఉందని అనంతరం జాతీయ రహదారి విస్తరణలో భాగంగా తన భూమి నుండి భూమి కోల్పోతే తనకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం కూడా వచ్చింది అన్నారు. తనకు ఇప్పటికీ రెండు వందల గజాల స్థలం ఉందన్నారు. కానీ ఇప్పుడు కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎండి జమీల్, ప్రవీణ్ గౌడ్, తాళ్ల శ్రీశైలం, బుద్ధం అశోక్ యాదవ్ తన అనుచరులు కలిసి కాంపౌండ్ వాళ్ళు కూల్చివేసి తనపై దాడి చేశారన్నారు. తాను ఎప్పటినుంచో వేసుకున్న తన ఆధీనంలో ఉన్న కడీలను కూల్చివేసి రౌడీలను పోగుచేస్తు బెదిరిస్తూ తనను భయభ్రాంతులకు గురి చేశారు అన్నారు. తనకు ఎలాంటి సంబంధం లేకుండా తన భూమిలోకి చొరబడి అక్రమంగా తనపై దాడి చేసి తన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించాలని గతంలోనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదన్నారు. పోలీసులు మాత్రం ఈ భూవివాదం తేల్చేందుకు గ్రామపంచాయతీకి రిపోర్టు రాస్తామని చెప్పారు కానీ ఇప్పటివరకు పట్టించుకోలేదన్నారు. తన కడియలను ధ్వంసం చేసి రౌడీలతో భయభ్రాంతులకు గురిచేసి తన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న పోలీసు మాత్రం పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా పోలీసులు రెవెన్యూ అధికారులు పరిశీలించి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో

**పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**





**శేరిలింగంపల్లి,ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొండాపూర్ జిల్లా ఆసుపత్రికి సంబంధించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం లో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి,డాక్టర్ స్వర్ణకుమారి,ఇన్‌ఛార్జ్ డిసిహెచ్ఎస్ డాక్టర్ సుధాకర్ బండారి,ఇన్‌ఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రకృష్ణ ఇతర కమిటీ సభ్యులు ఆసుపత్రి సిబ్బంది తో కలిసి పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... కొండాపూర్ జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని,ప్రజా ఆరోగ్యమే పరమావధిగా డాక్టర్లు సేవలు అందించాలని,డాక్టర్లు కనిపించే దేవుళ్లతో సమానం అని,పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రజలకు మంచి నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల నుండి మన్ననలు పొందాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. కొండాపూర్ జిల్లా ఆసుపత్రిని బలోపేతం చేయడం ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం పట్ల ప్రతి ఒకరు నిబద్ధత తో పనిచేయాలని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా కొండాపూర్ ఆసుపత్రిని తీర్చిదిద్దడం జరిగినది అని, కొండాపూర్ జిల్లా ఆసుపత్రి ని అన్ని రకాల మౌలిక వసతులతో,అన్ని హంగులతో ,సకల సౌకర్యాలతో ఆసుపత్రి ని తీర్చిదిద్దడం జరిగినది అని,ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని,100 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ భవనం పనులు కొనసాగుతున్నాయి అని,త్వరలోనే అందుబాటులోకి వస్తుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. విస్తృత చర్చల అనంతరం, డ్రైనేజీ, విద్యుత్ పారిశుధ్యం/శుభ్రతకు సంబంధించిన పలు తీర్మానాలను ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది. కొండాపూర్ జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ అవసరం ఉన్న, ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

కొండాపూర్ జిల్లా ఆసుపత్రి లో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం భవనం నిర్మాణం పనులను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 'ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కమిటీ సభ్యులు ఆసుపత్రి సిబ్బంది నాయకులు రఘునాథ్ రెడ్డి, రఘు నందన్ రెడ్డి,మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,బలరాం యాదవ్, తిరుపతి,సాదిక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కాలే అనిత రమేష్



**యాచారం, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** ఉప సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లావుడ్య రాములు నాయక్ కొత్తపల్లికి చెందిన ఉప సర్పంచ్ కాలె అనిత రమేశ్‌ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు రాములు నాయక్ ఉపసర్పంచ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియామక పత్రం అందుకున్న ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ.. ఉప సర్పంచ్ ల హక్కుల సాధనకై ముందుకెళ్తామని చెప్పారు. ఉప సర్పంచ్‌ల సమస్యలు, హక్కులు, సంక్షేమం కోసం తన వంతుగా కృషి చేస్తూ సంఘాన్ని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాములు నాయక్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా వనమహోత్సవం

**గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా**

**పాఠశాలలో ఏపీడీ చరణ్ తో కలిసి మొక్కలు నాటిన సర్పంచ్ దయానంద్ గుప్తా**





**కొత్తూరు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** నాటిన ప్రతి మొక్కను సంరక్షించి గ్రామాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దాలని ప్రజలకు గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా సూచించారు. మంగళవారం కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన వన మహోత్సవ కార్యక్రమంలో ఏపీడి చరణ్,సర్పంచ్ దయానంద్ గుప్తా గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ దయానంద్ గుప్తా మాట్లాడుతూ..ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. చెట్లు సహజసిద్ధమైన ఆక్సిజన్‌ను అందించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు వనమహోత్సవ స్ఫూర్తితో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను చేపట్టాలని సర్పంచ్ దయానంద్ గుప్తా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ దీపిక,అధికారులు,వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత..

**సర్పంచ్ కావాలి అలివేలు, ఆంజనేయులు**



**నందిగామ ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)** గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యతగా తీసుకోవాలని రాజాపూర్ మండల్ పరిధిలోని చోకంపేట్ గ్రామ సర్పంచ్ కావాలి అలివేలు, ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హరితహారం చొకంపేటకు మనియారం నాటిన ప్రతి మొక్కలను సంరక్షించుకోవాలని అన్నారు. పరివరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి పెంచే బాధ్యత తీసుకోవాలి అని అన్నారు .

ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భార్యతో గొడవపడి ఇంట్లోనుండి వెళ్ళిపోయిన భర్త



**ఉప్పల్,ఆగష్టు25(ప్రజాజ్యోతి):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నీ చిల్కానగర్ లో నివాసం ఉంటున్న, బిహార్ రాష్ట్రానికి చెందిన అరుణ్ కుమార్ రౌత్,(45) భార్యతో గొడవపడి ఇంట్లో నుండి వెళ్లిపోయాడు లేబర్ పని చేసుకుంటూ తన భార్య పిల్లలతో కలిసి ఉప్పల్ చిలకానగర్ లో నివాసం ఉంటు,ఈనెల 3వ తేదీ నాడు సాయంత్రం 5 గంటల సమయం లో తన భార్య రూబీ దేవితో గొడవపడి ఇంట్లోనుండి వెళ్లిపోయి తిరిగి రాలేదు అని, తన భార్య రూబీ దేవి ఉప్పల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఈ మేరకు ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్‌పై వార్త మీడియా వర్క్‌షాప్

మహేశ్వరంలో నిర్వహించిన పీఐబీ– హైదరాబాద్





**శేరిలింగంపల్లి,ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** పత్రికా సమాచార కార్యాలయం– హైదరాబాద్ ఆధ్వర్యంలో.. మాదకద్రవ్య రహిత భారత్ లక్ష్యంగా చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్‌ఎంబీఏ) కార్యక్రమంపై రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో మీడియా ప్రతినిధులకు వార్త మీడియా వర్క్‌షాప్‌ను మంగళవారం నిర్వహించారు.మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణ రెడ్డి (ఐపీఎస్) ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈగల్ ఫోర్స్ పోలీస్ సూపరింటెండెంట్ రావుల గిరిధర్ (ఐపీఎస్), పీఐబీ– హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, మహేశ్వరం ఎంపీడీవో ఎన్. శారదమ్మ ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.

మహేశ్వరం జోన్ డీసీపీ కె.నారాయణ రెడ్డి (ఐపీఎస్) మాట్లాడుతూ.. డ్రగ్స్ భూతాన్ని ఎదుర్కొనేందుకు చట్టపరమైన ఆంక్షలు మాత్రమే సరిపోవు.. ప్రజలందరి భాగస్వామ్యంతోనే దాన్ని సమర్థంగా కట్టడి చేయగలం అన్నారు.

మాదకద్రవ్య నివారణ చర్యలు ఇళ్లలోనే, బడుల్లోనే మొదలుకావాలన్నారు.తల్లిదండ్రులు, విద్యార్థులు, సహచరులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సకాలంలో సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా డ్రగ్స్ ముప్పును సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను కాపాడుకోవడాన్ని శాంతిభద్రతల అంశంగా మాత్రమే చూడలేమన్నారు.వారి ఆరోగ్యాన్నీ, నైపుణ్యాన్నీ, సామర్థ్యాన్నీ పెంపొందించడంలోనూ ఇది అత్యావశ్యకమన్నారు.మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు.. నేడు దేశవ్యాప్త ప్రజా ఉద్యమంగా మారాయని కె. నారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు.మాదకద్రవ్య రహిత భారత్ నిర్మాణం దిశగా ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ధ్రువీకృత సమాచారాన్ని ప్రసారం చేయాలనీ,మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను చెప్పాలనీ,డ్రగ్స్ బారిన పడకుండా యువతను ముందస్తుగానే జాగరూకులను చేయాలనీ,కౌన్సెలింగ్ – పునరావాస సేవలపై ప్రజలకు తగిన సమాచారాన్ని అందించాలనీ మీడియా సిబ్బందిని ఆయన కోరారు.మాదకద్రవ్యాలను అరికట్టే దిశగా సమన్విత చర్యలను వివరించిన ఈగల్ ఫోర్స్ ఎస్పీ,నషా ముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన సదస్సులో తెలంగాణ ఈగల్ ఫోర్స్ పోలీసు సూపరింటెండెంట్ రావుల గిరిధర్ (ఐపీఎస్) మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత, కుటుంబ సమస్య స్థాయిని దాటి.. నేడు తీవ్రమైన సామాజిక,శాంతిభద్రతల, జాతీయ భద్రతా సవాలుగా పరిణమించిందన్నారు.ఈ ముప్పును ఎదుర్కొనే దిశగా సంబంధిత భాగస్వామ్య పక్షాలన్నీ సమన్వయంతో కృషి చేయాలన్నారు.

జనవరి నుంచి తెలంగాణలో దాదాపు 8 వేల కేజీల గంజాయిని ఈగల్ ఫోర్స్ సీజ్ చేసిందని ఆయన తెలిపారు. దాదాపు 22 రకాల శిక్షణ కార్యక్రమాల ద్వారా 30 వేల మందికి పైగా పోలీసు సిబ్బందికీ, ఇతర శాఖల అధికారులకూ శిక్షణ ఇచ్చినట్టు పేర్కొన్నారు.ఈ సమన్విత చర్యల్లో మీడియా సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైనదని రావుల గిరిధర్ అన్నారు. బాధ్యతాయుతమైన, సున్నితత్వంతో కూడిన రిపోర్టింగ్ ద్వారా.. యువతలో అవగాహనను పెంపొందించవచ్చనీ, తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చనీ, పునరావాస చర్యలను ప్రోత్సహించవచ్చనీ పేర్కొన్నారు.

మాదకద్రవ్యాలకు సంబంధించిన కేసులను నివేదించేటప్పుడు కచ్చితత్వాన్నీ, సున్నితత్వాన్నీ దృష్టిలో పెట్టుకోవాలని మీడియా సిబ్బందిని కోరారు.ముఖ్యంగా మైనర్ల వివరాలను గోప్యంగా ఉంచాలనీ, మాదకద్రవ్యాల బారిన పడ్డవారి వ్యక్తిగత వివరాలను అనవసరంగా బహిర్గతం చేయొద్దనీ సూచించారు.నషా ముక్త్ భారత్ లక్ష్య సాధనలో.. పోలీసులు – మీడియా మధ్య బలమైన సమన్వయం, జాగరూకతతో కూడిన ప్రజల భాగస్వామ్యం అత్యావశ్యకమని ఆయన వ్యాఖ్యానించారు.పీఐబీ– హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ ప్రారంభోపన్యాసం చేశారు.డ్రగ్స్ ముప్పు ఇకపై వ్యక్తిగత సమస్యో, కుటుంబ సమస్యో కాదనీ,నేడు ఇదొక తీవ్రమైన సామాజిక, శాంతిభద్రతల, జాతీయ భద్రతా సవాలుగా పరిణమించింది అని ఆయన అన్నారు.వార్త వర్క్‌షాప్ ద్వారా.. కచ్చితమైన సమాచారమూ, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్ విధానాలతో జర్నలిస్టులను సన్నద్ధులను చేయడమే పీఐబీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.తద్వారా వారు నషా ముక్త్ భారత్ అభియాన్‌కు అర్థవంతంగా దోహదపడి,మాదకద్రవ్యాల వ్యాప్తిని నివారించడంలో దోహదపడతారన్నారు.

అనంతరం వక్తలతో... జర్నలిస్టులు మాట్లాడారు. కార్యాచరణ సమస్యలు, పునరావాస సేవల లభ్యత, మాదకద్రవ్యాల సంబంధిత కథనాల రిపోర్టింగ్ వంటి విషయాలపై వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.పీఐబీ– హైదరాబాద్ మీడియా– కమ్యూనికేషన్ అధికారి వర్గంటి గాయత్రి కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, పరిసర ప్రాంతాలకు చెందిన దాదాపు 60 మంది మీడియా ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ర్యాగింగ్ అసాంఘిక చర్య చట్టరీత్యా నేరం

ప్రిన్సిపాల్, డాక్టర్ కె విజయ కుమార్



**ఉప్పల్,ఆగష్టు25(ప్రజాజ్యోతి)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సును కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, ర్యాగింగ్ అనేది మన సంస్కృతి కాదని, విద్యార్థులు క్రమశిక్షణ, పరస్పర గౌరవం, స్నేహ భావంతో మెలగడం ద్వారా ర్యాగింగ్‌ను పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఏదైనా అసౌకర్యం లేదా సమస్య ఎదురైతే కళాశాల అధ్యాపకులను, మహిళా అధ్యాపకులను లేదా సంబంధిత కమిటీలను సంప్రదించాలని సూచించారు. కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, కౌన్సెలింగ్ అండ్ కెరీర్ గైడెన్స్ సెల్, యాంటీ–డ్రగ్ సెల్, యాంటీ ర్యాగింగ్ కమిటీ తదితర కమిటీలు విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా కంప్లైంట్ బాక్స్‌లో వేయవచ్చని, ఆ ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిశీలించి తగిన పరిష్కారం చూపుతామని వివరించారు. కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ డా. తిరుపతయ్య మాట్లాడుతూ, కళాశాలలో ప్రస్తుతం ర్యాగింగ్‌కు సంబంధించిన సమస్యలు లేనప్పటికీ, విద్యార్థులు తెలియకుండానే ర్యాగింగ్ లేదా టీజింగ్ వంటి చర్యల్లో చిక్కుకునే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి విద్యార్థి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్‌లో పాల్గొనడం తీవ్రమైన నేరమని, చట్టపరంగా మరియు విద్యాపరంగా కఠినమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని చదువు, విజ్ఞానార్జన, వ్యక్తిత్వ వికాసం కోసం వినియోగించుకోవాలని,అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరారు. యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు గీత,విజయకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని, చిన్నచిన్న విషయాల కోసం తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండి, మంచి వ్యక్తులతో స్నేహం చేస్తూ విద్య, విజ్ఞానార్జనపై దృష్టి పెట్టాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ డా. సత్యనారాయణ మాట్లాడుతూ...

విద్య, విజ్ఞానం జీవితంలో ఎవరూ దోచుకోలేని సంపదలని, విజ్ఞానవంతులైన విద్యార్థులు ర్యాగింగ్, టీజింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఒకవేళ వారి దృష్టికి వస్తే టోల్ ఫ్రీ నంబర్ 18005991290 ద్వారా వెంటనే సమాచారాన్ని చేరవేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డా.రాజశ్రీ, డా. శ్రీనివాస్, డా. చంద్రసాగర్, శ్రీ విశ్వనాథ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, స్రవంతి, ఆర్. స్రవంతి,అనుష, డా.అంజయ్య తదితర అధ్యాపకులు, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు, ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు "మేము ర్యాగింగ్‌లో పాల్గొనము, ఇతరులను ర్యాగింగ్ చేయము, అసాంఘిక శక్తులతో స్నేహం చేయము, కళాశాల నియమాలను పాటిస్తూ క్రమశిక్షణతో వ్యవహరిస్తాము" అని ప్రతిజ్ఞ చేశారు.

# గోల్డ్ మెడల్స్ సాధించిన తైక్వాండో విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, ఆగష్టు 25 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన మొదటి అంతర్జాతీయ టైక్వాండో ఛాంపియన్షిప్ 26 లో ఫిట్‌నెస్ తైక్వాండో అకాడమీ, పరిగికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ సందర్భంగా గోల్డ్ మెడల్స్ సాధించిన రాథ్లావత్ రిషి నాయక్, నిశాంత్లను పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. అలాగే విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దుతున్న ఫిట్‌నెస్ తైక్వాండో అకాడమీ మాస్టర్ ఎం.డి.కలీం ఉద్దీన్ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాథ్లావత్ రిషి నాయక్, నిశాంత్ తమ తమ విభాగాల్లో అద్భుతంగా పోరాడి బంగారు పతకాలు సాధించడం పరిగి ప్రాంతంతో పాటు వికారాబాద్ జిల్లాకు గర్వకారణమని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో వివిధ దేశాలతో పాటు భారతదేశంలోని పలు రాష్ట్రాల నుంచి సుమారు 1,200 మంది యువ క్రీడాకారులు పాల్గొనగా,పరిగి విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే అసలైన బలం

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**బంట్వారం 25 (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తల అసలైన బలమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు,మంగళవారం నాడు మండల పరిధిలోని బస్వాపూర్ బోపునారం గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు, గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,,, కార్యకర్తలు ఎంత బలంగా ఉంటే బిఆర్ఎస్ పార్టీ అంత బలంగా ఉంటుందని తెలియజేశారు, బిఆర్ఎస్ ఆయంలోని గ్రామాలు అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు దుర్గంచెరువు మల్లేశం, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై ఉప్పల్ కాంగ్రెస్ కమిటీ రివ్యూ మీటింగ్

పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్,ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లకు చెందిన డివిజన్ అధ్యక్షులు, కో ఆర్డినేటర్లు
వీలైనంత త్వరగా డివిజన్ కమిటీలను పూర్తి చేయాలని ఆదేశాలు




**ఉప్పల్,ఆగష్టు25,ప్రజాజ్యోతి :** రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)–2026 డ్రాఫ్ట్ ఓటర్ లిస్టుపై ఉప్పల్ లో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ రివ్యూ మీటింగ్ లో నేతలకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఎస్ఐఆర్ డ్రాఫ్ట్ లిస్టులో పేర్లు లేని వారు సంబంధిత బీఎల్ఓ దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. పేర్లు, అడ్రస్, ఇతర వివరాలు తప్పు గా నమోదైతే సవరించుకోవాలని సూచించారు. ఇందుకు గాను కాంగ్రెస్ బీఎల్ఏలు ఓటర్లకు సహాయం చేయాలని, ఏ ఒక్క అర్హులైన ఓటరు తమ ఓటు హక్కు కోల్పోకుండా క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు. మరోవైపు, అన్ని డివిజన్ కమిటీల నియామకాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని డివిజన్ అధ్యక్షులు కో–ఆర్డినేటర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి జిల్లా మైనారిటీ ఛైర్మెన్ అజ్జీద్ ఉప్పల్ నియోజకవర్గ పరిధి లోని అన్ని డివిజన్లకు చెందిన డివిజన్ అధ్యక్షులు, కో ఆర్డినేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నక్కలపల్లి గ్రామంలో వనమహోత్సవం.. 200 మొక్కలు నాటిన ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు


పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
నక్కలపల్లి ఉపసర్పంచ్ గౌండ్ల నిరంజన్ గౌడ్



**మొయినాబాద్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ, కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్, సైఫాబాద్‌కు చెందిన ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రాంతాలతో పాటు ప్రాథమిక పాఠశాలల పరిసరాల్లో సుమారు 200 మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య, ఉప సర్పంచ్ గౌండ్ల నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు గ్రామానికి వచ్చి పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. పాఠశాలల పరిసరాల్లో మొక్కలు నాటడం ద్వారా విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పర్యావరణంపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని క్రమం తప్పకుండా సంరక్షించి పెంచితేనే కార్యక్రమం లక్ష్యం నెరవేరుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ ప్రొఫెసర్ డా. టి. కమలజ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సుప్తా సర్కార్, ఫార్మసిస్ట్ డా. సీతారామ శర్మ, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, పాఠశాల హెచ్‌ఎం మంగా, అంగన్‌వాడీ టీచర్ కాంతమ్మ, మహిళలు వరలక్ష్మి, సోని, షబానా, బాలమణి, నాయకులు గోపాల్ రెడ్డి, నవీన్, భాను గౌడ్, శ్రీకాంత్, ఆశం, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పచ్చదనం పెంపొందించే ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది,

# హైదరాబాద్ జీసీసీకు జనరల్ మేనేజర్‌గా సీమా పద్మన్ నియామకం



**హైదరాబాద్** ప్రపంచంలోనే అగ్రగామి స్పోర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ అయిన ఫ్లట్టర్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు చెందిన హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ అయిన ఫ్లట్టర్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా జనరల్ మేనేజర్‌గా సీమా పద్మన్‌ను నియమించినట్లు ప్రకటించింది. ఈ నియామకంపై ఫ్లట్టర్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా జనరల్ మేనేజర్ సీమా పద్మన్ మాట్లాడుతూ, "హైదరాబాద్ జీసీసీలో ఉన్న ప్రతిభ, సామర్థ్యం, ఆకాంక్షలను నేను ప్రత్యక్షంగా చూశాను. మా నాయకత్వ బృందంతో కలిసి మా ఉద్యోగులు మరియు వ్యాపారం రెండూ అభివృద్ధి చెందే వాతావరణాన్ని నిర్మించేందుకు ఎదురుచూస్తున్నాను. ముందున్న అవకాశాలపై నాకు ఎంతో ఉత్సాహంగా ఉంది. అలాగే ఫ్లట్టర్ గ్లోబల్ సంస్థలో హైదరాబాద్ మరింత కీలకమైన పాత్ర పోషిస్తుందని నమ్ముతున్నాను." అని అన్నారు.

# ప్రజల భూములను 22 లో నిషేధిస్తే.. ప్రజలు నిన్ను నిషేధిస్తారు'

**అకారణంగా 22- నిషేధిత జాబితాలో చేర్చిన కుత్బుల్లాపూర్ భూములను వెంటనే తొలగించాలి.**

**సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.. తప్పు చేసిన వారిని శిక్షించాలి: తన్నీరు హరీష్ రావు.**

**22 బాధితులకు అండగా ఉంటాం: మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద**




**కుత్బుల్లాపూర్ ఆగష్టు 25(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని భూములను అకారణంగా 22–ఏ నిషేధిత జాబితాలో చేర్చిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి, అర్హులైన భూ యజమానుల భూములను 22–ఏ జాబితా నుంచి తొలగించాలని మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు డిమాండ్ చేశారు. షాపూర్‌నగర్‌లోని ఎం.జే. గార్డెన్స్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 22–ఏ బాధితుల సమస్యలపై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి హరీష్ రావు , మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి , మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ."తెలంగాణలో 22–ఏ సమస్య కేవలం రిజిస్ట్రేషన్ సమస్య కాదు.. వేలాది మంది భూ యజమానుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్య" అని అన్నారు.ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన డబ్బుతో భూములు కొనుగోలు చేసి, చట్టబద్ధమైన పత్రాలు, పట్టాలు కలిగి ఉండి, పన్నులు చెల్లిస్తున్న ప్రజల భూములను ఒక్కసారిగా 22–ఏ జాబితాలో చేర్చడం వల్ల వారు తమ భూములను అమ్ముకోలేక, రిజిస్ట్రేషన్ చేసుకోలేక, బ్యాంకు రుణాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు."22–ఏ అంటే కేవలం ఒక నంబర్ కాదు.. ఒక కుటుంబం భవిష్యత్తుపై పడే తాళం!"ఒక కుటుంబం తన భూమిని అమ్మి పిల్లల చదువుకు ఖర్చు చేయవచ్చు, కూతురి వివాహం చేయవచ్చు, వ్యాపారం ప్రారంభించవచ్చు, అనారోగ్య సమయంలో వైద్య ఖర్చులు భరించవచ్చు, ఇల్లు నిర్మించుకోవచ్చని హరీష్ రావు పేర్కొన్నారు."ప్రజల భూములను నిషేధిస్తే.. ప్రజలు నిన్ను నిషేధిస్తారు" అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. 22–ఏ అంశంపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, తప్పు చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు."భూభారతి సాక్షిగా ఈ అక్రమాలు జరుగుతున్నాయి. 2023 డిసెంబర్ నుంచి 22–ఏ జాబితాలో చేర్చిన, తొలగించిన సర్వే నంబర్లపై పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలి" అని ఆయన అన్నారు.తప్పు చేయలేదని ప్రభుత్వం చెబుతున్నట్లయితే, సంబంధిత శాఖ బాధ్యత వహిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు."రేవంత్ రెడ్డి .. మీ తప్పు లేకపోతే వెంటనే పొంగులేటిని బర్తరఫ్ చేయండి" అని హరీష్ రావు సవాల్ చేశారు."మీకు రియల్ ఎస్టేట్ తెలుసు అంటే.. మాకు పోరాటాలు తెలుసు... ప్రజల పక్షాన ఎలా పోరాడాలో మాకు తెలుసు" అని హరీష్ రావు స్పష్టం చేశారు.

22–ఏ బాధితుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు."సెప్టెంబర్ 7వ తేదీలోగా లక్షలాది మందితో అసెంబ్లీని ముట్టడిస్తాం. అసెంబ్లీలో కొట్లాడుతాం.. బయట బీఆర్ఎస్ శ్రేణులు పోరాడుతాయి. ప్రజలకు కంటికి రెప్పలా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది" అని హరీష్ రావు అన్నారు."రేపు బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బాధ్యులను గుర్తించి శిక్షిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు

"ప్రజల భూములపై కన్నేస్తే సహించేది లేదు..ప్రజల హక్కులను హరిస్తే పోరాటం ఆపేది లేదు!ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా నాయకురాల్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో పసుమాములలో ఫలహారం బండి ఊరేగింపు

**పెద్దల సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తున్న యువ చైతన్య యువజన సంఘం**

**పసుమాముల గ్రామంలో ప్రతి ఏడు అందరికీ ఆదర్శంగా ఫలహారం బండి ఊరేగింపు**

**యువ చైతన్యంతో కొత్త పుంతలు తొక్కుతున్న పండుగ వేడుక**

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు25(ప్రజాజ్యోతి)** దశాబ్దాల కాలంగా గ్రామ పెద్దలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలతో కన్నుల పండుగగా ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే బోనాల పండుగ సందర్భంగా ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని అబ్దుల్లాపూర్ మెట్టు పసుమాముల గ్రామంలో యువ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్దల సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆ ఆనవాయితీని కొనసాగిస్తూ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు యువ చైతన్య యువజన సంఘం సభ్యులు. గ్రామంలో నిర్వహించే ఫలహారం బండి వేడుక కేవలం పండుగలాగే కాకుండా భవిష్యత్ తరాలకు పండుగ యొక్క ప్రాధాన్యత, ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు తెలిసేలా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో పసుమాముల గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహంకాళి బోనాల జాతర ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ పండుగ సందర్భంగా యువ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో పలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామంలోని పెద్దలు, మహిళలు, యువతులు,యువకులు, విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం ప్రాంగణంలో సాంప్రదాయ బద్ధంగా పోతురాజులు నృత్యాలు చేస్తూ భక్తులను అలరించారు. ఆలయ ప్రాంగణం సమీపంలోకి గ్రామంలోని ప్రజలే కాకుండా పరిసర ప్రాంతాల భక్తులు భారీ సంఖ్యలో తరలి రావడంతో జన సంద్రాన్ని తలపించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువ చైతన్య యువజన సంఘం అధ్యక్షులు చెట్టి భానుచందర్ గౌడ్ ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా యువ చైతన్య యువజన సంఘం సభ్యులతో కలిసి మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించడం మన విధి అని, గ్రామ పెద్దల సహకారంతో వారి ఆశీస్సులతో గత 25 సంవత్సరాలుగా పైగా ఫలహారం బండి ఊరేగింపు



కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులోనూ ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తామని, అమ్మవారి చల్లని ఆశీస్సులు భక్తులందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చెట్టి నవీన్ గౌడ్, చెట్టి రాము,చెట్టి శివశంకర్,చెట్టి రాజు,కేసీ ప్రవీణ్,బక్కి బాలకృష్ణ, గ్రామ పెద్దలు బక్కి యాదయ్య గౌడ్,చెట్టి ప్రకాష్,చెట్టి గణేష్,చర్లపల్లి శంకరయ్య గౌడ్,పొట్టి శంకరయ్య గౌడ్,కెసి రామచందర్, మూసరి గారి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్‌నగర్‌లో 3,000 గజాల ఓపెన్ ల్యాండ్‌పై అక్రమ నిర్మాణాలు.. కూల్చివేసిన సి. ఎం. సి. అధికారులు

**సర్వే నంబర్ల పేరుతో తప్పుడు పత్రాల సృష్టి ఆరోపణలు.. నోటీసులిచ్చినా కొనసాగిన నిర్మాణాలు**

కుత్బుల్లాపూర్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) సుభాష్‌నగర్ పరిధిలో సుమారు 3,000 గజాల విలువైన ఓపెన్ ల్యాండ్‌లో అక్రమ నిర్మాణాలపై సిఎంసి అధికారులు కొరడా ఝుళిపించారు. సర్వే నంబర్ 25/ఏ కు సంబంధించిన ఓపెన్ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినట్లు అందిన ఫిర్యాదులపై అధికారులు చర్యలు చేపట్టి, ఈ రోజు అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేశారు. అధికారుల దృష్టికి వచ్చిన వివరాల ప్రకారం.. సర్వే నంబర్ 25/ఏ కు సంబంధించిన స్థలంలో ఇతర సర్వే నంబర్లు 25, 313, 314కు సంబంధించిన ప్లాట్లు, ఇంటి నంబర్లను చూపిస్తూ పత్రాలు సృష్టించి, వివాదాస్పద స్థలాన్ని ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత వ్యక్తులకు సిఎంసి అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్మాణాలు కొనసాగినట్లు సమాచారం. దీంతో అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాలను తొలగించారు. అయితే ఈ భూమికి సంబంధించిన యాజమాన్య హక్కులు, పాత రికార్డులు, సర్వే నంబర్ల వివరాలు, నిర్మాణ అనుమతులు, కోర్టు పరిధిలో ఉన్న వివాదాలకు సంబంధించిన పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**ఆరోపణలపై సమగ్ర విచారణకు డిమాండ్**




భూమి వ్యవహారంలో భోగారం, జమాత్ రాజ్, పాస్మిల దేవి, గుమ్మన్ సింగ్, జి.ఆర్. చౌదరి తదితరులపై ఆరోపణలు ఉన్న నేపథ్యంలో సంబంధిత పత్రాలను అధికారులు సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణల్లో వాస్తవం ఎంత? ఎవరి పేరుతో భూమి రికార్డులు ఉన్నాయి? వివాదాస్పద స్థలంలో నిర్మాణాలకు అనుమతులు ఎవరు ఇచ్చారు? ప్లాట్లుగా మార్చేందుకు ప్రయత్నాల వెనుక ఎవరు ఉన్నారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**బిఆర్ఎస్ నాయకుడిపై తప్పుడు కేసుల ఆరోపణలు**

ఇదిలా ఉండగా, గతంలో ఈ భూమి పట్టాదారుని తరఫున మాట్లాడినందుకు బిఆర్ఎస్ నాయకుడు పుప్పాల భాస్కర్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో తప్పుడు కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపైనా పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.భూముల అక్రమ లావాదేవీలపై నిఘా పెంచాలి. ప్రభుత్వ, ప్రైవేట్ భూములను వివాదాస్పద సర్వే నంబర్ల ఆధారంగా ప్లాట్లుగా మార్చి విక్రయించే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. భూమి రికార్డులు, సర్వే వివరాలు, నిర్మాణ అనుమతులు, కోర్టు కేసుల స్థితిగతులను పరిశీలించకుండా నిర్మాణాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలు కూల్చివేయడంతో సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభించినప్పటికీ.. 3,000 గజాల భూమికి సంబంధించిన అసలు హక్కులు, పత్రాల నిజానిజాలు, అక్రమ ప్లాటింగ్ వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు? అనే ప్రశ్నలకు అధికారుల సమగ్ర విచారణతోనే సమాధానం లభించాల్సి ఉంది.

# తారానగర్ లో ఘనంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ

**అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన బేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి తారా నగర్ కూరగాయల మార్కెట్ వద్ద కొలువైన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బోనాల పండుగ మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది.చెరుకు వ్యాపారం ప్రొప్రైటర్ తెలుగు సుభాష్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ... అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో జీవించాలని,సకాలంలో వర్షాలు పడి పాడి పంటలు బాగుండాలని,వ్యాపార, విద్యా, ఉద్యోగ రంగాల్లో అందరికీ మంచి జరగాలని, ప్రజలందరూ ఐక్యమత్యంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.అనంతరం అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ డి. వీరేశం గౌడ్, బీసీ నాయకులు కటికె రామచందర్,బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కె.నరసింహ యాదవ్,మహిపాల్ రెడ్డి,గోపాల్ ముదిరాజ్,పాండు ముదిరాజ్, రజక సంఘం శ్రీనివాస్,భీమిని శ్రీనివాస్,కటికె సంతు, ప్రజాప్రతినిధులు ,సుభాష్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబీ పండుగను సోదరా భావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి


**కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి**

**కొత్తూరు పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం**




**కొత్తూరు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** మిలాద్ ఉన్ నబీ పండుగను సోదర భావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి సూచించారు. మంగళవారం కొత్తూరు పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ..పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని చెప్పారు.ర్యాలీ నిర్వహించే సందర్భంలో ముందస్తు అనుమతులు తీసుకుని, నిర్ణయించిన మార్గాల్లో మాత్రమే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు స్వచ్ఛంద సేవకులను నియమించుకోవాలని తెలిపారు.అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టంలు,డీజేలు,ఇతర పరికరాలను నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగించకూడదని సూచించారు.మతపరమైన మనోభావాలను దెబ్బతీసే ప్రసంగాలు,పాటలు,నినాదాలకు దూరంగా ఉండాలని,ఇతర మతాలు,వర్గాల మనోభావాలను గౌరవించాలని కోరారు.యువత శాంతి, క్రమశిక్షణతో వ్యవహరించి ఎలాంటి గొడవలు, వివాదాలకు దూరంగా ఉండాలని సీఐ నాగార్జున రెడ్డి సూచించారు.పండుగ సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లు,ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడతామని సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు.సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు సృష్టించే అవకాశం ఉందని,ప్రజలు సంయమనం పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యశిల్లారెడ్డి, ముస్లిం మత పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ సర్కిల్ అక్రమ నిర్మాణాలపై సర్కిల్ అధికారుల చర్యలు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 25(ప్రజా జ్యోతి )** దుండిగల్ సర్కిల్ పరిధిలోని దొమ్మరపోచంపల్లి సర్వే నెంబర్ 168లో అనుమతులు లేకుండా కేవలం 100 గజాల స్థలంలో చేపట్టిన +o4 అక్రమ నిర్మాణాన్ని అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మనీ కరణ్ మాట్లాడుతూ... నిబంధనలకు విరుద్ధంగా నిర్మించే ఏ నిర్మాణాన్ని కూడా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిఘా తీవ్రతరం: దుండిగల్ సర్కిల్ పరిధిలో తక్కువ గజాలలో అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనకు చెక్: అనుమతులు ఒకలా తీసుకొని, అదనంగా అనధికారిక నిర్మాణాలు (ఉన్నాయూతో?రైజెడ్ కన్స్ట్రక్షన్స్ ) చేపడుతున్న వారిని గుర్తిస్తున్నట్లు తెలిపారు. భారీ కూల్చివేతలు ఖాయం : ఇలాంటి అనధికార నిర్మాణాలను ఎప్పటికప్పుడు గుర్తించి, కఠిన చర్యలు తీసుకుంటూ డిమాలిషన్లు కొనసాగిస్తామని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాచారం లో 46 లక్షల అభివృద్ధి పనులకు

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శ్రీకారం



**ఉప్పల్,ఆగష్టు25(ప్రజాజ్యోతి)** నాచారం డివిజన్‌లో మొత్తం రూ.46 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి సోమవారం శ్రీకారం చుట్టారు. నాచారం డివిజన్ రామ్‌రెడ్డి నగర్‌లో గోల్డ్‌మ్యాన్ భద్రయ్య వీధితో పాటు ఇతర వీధుల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయి.ఈ పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్‌లతో కలిసి ప్రారంభించారు.అదేవిధంగా నాచారంలోని ఎంతో పురాతన మైన చిన్న స్కూల్ భవనం సుమారు నాలుగు సంవత్సరాల క్రితం భారీ వర్షాల కారణంగా శిథిలావస్థకు చేరడంతో, అప్పటి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ చొరవతో ఆ భవనాన్ని కూల్చివేయడం జరిగింది అప్పటి నుంచి ఖాళీగా ఉన్న ఈ స్థలంలో నూతన భవనం నిర్మించాలని పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులను కోరడం జరిగింది. ఎట్టకేలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు రూ.16 లక్షలు మంజూరయ్యాయి. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం అసిస్టెంట్ ఇంజనీర్ సూరజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు విజయ్ కుమార్,రామారావు, నాచారం మరియు హెచ్ఎంటీ నగర్ డివిజన్‌ల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలురామ్‌రెడ్డి నగర్ కాలనీవాసులు, నాచారం గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సీఐ జన్మదిన వేడుకలు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనంత్ రెడ్డి వైభవ్ రెడ్డి



**చేవెళ్ల ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** సీఐ నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ నాయకులు, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వైభవ్ రెడ్డి ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సేవలందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో చేస్తున్న సేవలను అభినందించారు. సీఐ నరేందర్‌రెడ్డికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, మరెన్నో విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి గణేష్ పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ లెజిస్లేచర్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్

బీసీల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి,ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** తెలంగాణ శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ వెల్ఫేర్ లెజిస్లేచర్ కమిటీ ప్రిలిమినరీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు.శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మండలి వైస్ ఛైర్మన్ బండ ప్రకాశ్, శాసనమండలి, శాసనసభ కార్యదర్శులు నరసింహాచార్యులు, రేండ్ల తిరుపతి తదితరులు బీసీ వెల్ఫేర్ లెజిస్లేచర్ కమిటీ ఛైర్మన్ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, కమిటీ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. అత్యధిక జనాభా కలిగిన బీసీల సంక్షేమానికి సంబంధించిన లెజిస్లేచర్ కమిటీలో తనను సభ్యుడిగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రివర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ ఛైర్మన్ సారథ్యంలో బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో రెండు ఓపెన్ జిమ్‌ల ప్రారంభం



**ఉప్పల్,ఆగస్టు25,ప్రజాజ్యోతి** హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో ప్రజల ఆరోగ్యం, ఆరోగ్యకర మైన జీవనశైలిని ప్రోత్సహించే దిశగా మరో ముందడుగు పడింది.అన్నపూర్ణ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను, అలాగే సరస్వతి నగర్ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెచ్ఎంటీ నగర్ మరియు నాచారం డివిజన్లలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిధులు మంజూరు చేయిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సారంపల్లి మల్లారెడ్డి మరణం... యావత్ రైతాంగానికి తీరని లోటు

రైతు రాష్ట్ర నాయకులు వేముల



**శేరిలింగంపల్లి,ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** రైతు పక్షపాతిగా అనునిత్యం చేసిన రైతు ఉద్యమాలు చరిత్రలో నిలిచిపోతాయి అఖిల భారత రైతు నాయకుడిగా ఆయన సేవలు అందిస్తూ ఆగస్టు24సోమవారం రోజున ఉదయం3 గంటలకు తిరిగిరాని లోకాలకు వెళ్లడం దేశవ్యాప్తంగా ఉన్న రైతు నాయకులను దుక్కసాగారంలో నిలిపింది అని రైతు రాష్ట్ర నాయకులు,ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ పరాజితులు జర్నలిస్ట్ విక్రమ్ రెడ్డి వేముల అన్నారు.అనారోగ్యంతో నిమ్స్ లో చేరిన సారంపల్లి మల్లారెడ్డి చికిత్స పొందుతూ 89వ జెన్మాదినోస్సవానికి ఒక రోజు ముందు మరనిశీచడం అత్యంత బాధాకరం అని 12ఏళ్లుగా అనగా2014నుండి వారితో మంచి అనుబంధం రైతు సమావేశాలు ఉద్యమాలలో ఏర్పడింది అని నాలుగేళ్ళ క్రితం వరంగల్ లో జరిగిన ఈఆర్సీ సమావేశంలో ఛైర్మెన్ తో తాను సంభాషిచే సమయంలో ఎక్కడో కూర్చున్న వారు వారికున్న అవగాహన మేరకు వేదికకు చేరుకొని తనకు మద్దతుగా ఎన్నో అంశాలు మాట్లాడి రైతాంగం పక్షాన బలమయిన గొంతులుగా సంయుక్తంగా అది యువ రైతు నేతగా నేను అత్యధిక సీనియర్ నేతగా వారు జోడిగా నిలిచామని వారితో ఉన్నా అనుబంధాన్ని గుర్తు చేసుకొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ పార్థీవదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ధైర్యం చేకూర్చాలని కోరుకుంటున్నట్లు వారి లేని లోటు పూడ్చలేనిది అయినా వారి ఆశయాల కోసం పనిచేస్తామని పేర్కొన్నారు.వారి అంతిమయాత్ర ఆగస్టు25మంగళవారం ఉదయం 06నుండి12గంటల వరకు ప్రజల సందర్శనార్థం హైదరాబాద్ లోని సీపీఎం రాష్ట్ర కార్యాలయంలో ఉంచి తదనశీతరం అంతిమ యాత్ర ప్రారంభం అయి మద్యాహ్నం3గంటలకు గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుంది తదనంతరం వైద్య విద్యార్థుల పరిశోధానార్థం గాంధీ మెడికల్ కళాశాలకు వేలాది మంది సమక్షంలో కుటుంబసభ్యులు ఆయన చివరి కోరికగా అప్పగించడం జరుగిశీది అని తెలిపారు. అంతిమ యాత్రలో రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన సుమారు 3500మంది పాల్గొనగా కళారూపాల తో జోహార్లు తెలుపుతూ ఘన నివాళులు అర్పించడం అయినది అంతకుముందు అన్నిపార్టీల ముక్యులు ఆయన పార్థివ దేహానికి నివాళు లు అర్పించి తుది విడ్కోలు పలకడం జరిగింది ముఖ్యమంత్రి సంతాపాన్ని పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ పాల్గొని అందించగా ఆయన ప్రతినిధిగా వేం నరేందర్ రెడ్డి హాజరు అయ్యారు.ఇలాంటి నిఖార్సయిన నేత స్ఫూర్తిగా మరింత మంది నడుచుకోవాల్సిన అవసరం ఎంతయిన ఉన్నది అని అభిప్రాయపడ్డారు.

# అబ్దుల్లాపూర్ మెట్టు లో ఆర్ఎంపీ వైద్యుడు అదృశ్యం



అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) అప్పుల బాధతో మానసికంగా ఆందోళనకు గురైన ఓ ఆర్ఎంపీ వైద్యుడు అదృశ్యమైన ఘటన అబ్దుల్లాపూర్మెట్ లో మంగళవారం చోటుచేసుకుంది. అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ ఎస్సై మాధవరావు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్మెట్ కు చెందిన బల్ల సవిత (45) తన భర్త బల్ల సత్యప్రసాద్ (49) అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సత్యప్రసాద్ అబ్దుల్లాపూర్మెట్ లోని కవాడిపల్లి రోడ్డులో వీవీఎం గ్రాండ్ వద్ద సత్యప్రసాద్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ నిర్వహిస్తూ ఆర్ఎంపీ వైద్యుడిగా పనిచేస్తున్నారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతుండటంతో తెలిసిన వ్యక్తుల వద్ద నుంచి చేతి అప్పులు తీసుకున్నట్లు, అలాగే ఆన్‌లైన్ లోన్ యాప్‌ల ద్వారా రుణాలు పొందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అప్పులు తిరిగి చెల్లించేందుకు రుణ వసూలు ఏజెంట్ల నుంచి ఒత్తిళ్లు పెరగడంతో సత్యప్రసాద్ మానసికంగా తీవ్ర ఆందోళనకు గురైనట్లు తెలిపారు. ఈ క్రమంలో తాను ఆత్మహత్య చేసుకుంటానని పలుమార్లు చెప్పినట్లు సవిత పోలీసులకు వివరించారు.మంగళవారం మధ్యాహ్నం సుమారు 3.30 గంటల సమయంలో సత్యప్రసాద్ ఇంటికి భోజనం కోసం వచ్చి తిరిగి తన దుకాణానికి వెళ్లారు. అనంతరం ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఆయన సెల్‌ఫోన్ కూడా స్విచ్చాఫ్ చేసి ఉండటంతో పోలీసులను ఆశ్రయించారు.సవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ వై.అశోక్ రెడ్డి పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై మాధవ రావు తెలిపారు. సత్యప్రసాద్ ఆచూకీ కోసం పోలీసులు వివిధ కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

# మియాపూర్ సర్కిల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి సస్పెండ్

విధుల నుంచి పూర్తిగా తొలగించాలంటూ ఏజెన్సీకి లేఖ



**శేరిలింగంపల్లి,ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** మియాపూర్ సర్కిల్ 48 లో పట్టణ ప్రణాళిక విభాగములో అక్రమ వ్యవహారాలకు పాల్పడుతున్నారని ఆరోపణలపై అధికారులు ఉపక్రమించారు. మియాపూర్ సర్కిల్ సిటిజన్ సర్వీస్ సెంటర్ లో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ అలియాస్ (గడ్డం శ్రీను) పై వేటు వేశారు. కంప్యూటర్ ఆపరేటర్ గా విధులలో చేరి టౌన్ ప్లానింగ్ విభాగములో చాలా సంవత్సరాలుగా తిష్ట వేసిన ప్రవీణ్ కుమార్, గతంలో పలుమార్ల ట్రాన్స్ఫర్లు అయినా ఆయన పలుకుబడితో చక్రం తిప్పి మళ్లీ ఇదే సర్కిల్ కు వచ్చారు.టౌన్ ప్లానింగ్ విభాగములో నీ అధికారులను మచ్చిక చేసుకుని నిర్మాణ దారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో ఆయన చెప్పిందే వేదం.ఎంత పెద్ద ఆఫీసరైన ఆయన తెలివితో ఆయన చెప్పినట్లు వినేటట్టు చేసుకుంటాడు. మాదాపూర్ లో ఏ బిల్డర్ అయినా ఆయనను కలుస్తే ఎన్ని ఫ్లోర్లు అయినా వేసుకోవచ్చు. సుమారు రెండు దశాబ్దాలుగా ఇదే విభాగంలో కొనసాగుతూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆయనపై అనేక ఫిర్యాదులు అధికారుల దృష్టికి వెళ్లాయి.ఈ ఫిర్యాదులపై ఉన్నతాధికారుల ఆదేశాలతో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టి నివేదికను సమర్పించారు.నివేదిక ఆధారంగా శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ చర్యలు తీసుకున్నారు.ప్రవీణ్ కుమారును (గడ్డం శ్రీను) విధుల నుంచి తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో పాటుగా అతడు చేరిన ఏజెన్సీ నుంచి సైతం తొలగించాలంటూ లేఖ రాశారు.అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.

# వాయుపుత్ర కాలనీలో కొత్త మెయిన్‌హోల్స్ ఏర్పాటు

బహదూర్‌పల్లి 294వ డివిజన్‌లో సమస్యకు వెంటనే పరిష్కారం



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 25(ప్రజా జ్యోతి )** బహదూర్‌పల్లి 294వ డివిజన్ పరిధిలోని వాయుపుత్ర కాలనీలో మెయిన్‌హోల్స్ పగిలిపోయి, మురుగు నీరు రోడ్డుపైకి వస్తుండటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.విషయాన్ని తెలుసుకున్న కిషోర్ రెడ్డి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యను పరిష్కరించాలని కోరారు. అధికారుల సహకారంతో పాడైన మెయిన్‌హోల్స్ స్థానంలో కొత్త మెయిన్‌హోల్స్ ఏర్పాటు చేయించారు.తమ సమస్యను వెంటనే పరిష్కరించినందుకు వాయుపుత్ర కాలనీ వాసులు బొంగునూరి కిషోర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని కిషోర్ రెడ్డి తెలిపారు.

# కూన శ్రీశైలం గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ కమిటీలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 25(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పలు ఆలయ కమిటీల సభ్యులు, వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం షాపూర్ నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా వివిధ ఆలయ కమిటీ సభ్యులు తమ కుటుంబాల్లో నిర్వహించనున్న వివాహ వేడుకలు, ఇతర శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను మాజీ ఎమ్మెల్యేకు అందజేసి, కార్యక్రమాలకు హాజరై ఆశీర్వదించాలని ఆహ్వానించారు.అనంతరం నియోజకవర్గంలోని వివిధ కాలనీలకు చెందిన వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు ప్రజా సమస్యలను కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను సావధానంగా విన్న ఆయన, సంబంధిత అధికారుల దృష్టికి వాటిని తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు ఆలయ కమిటీ సభ్యులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవీ నగర్‌లో పార్కు పనుల పరిశీలన



**అల్వాల్, ఆగస్టు 25 ప్రజా జ్యోతి** వాసవీ నగర్‌లో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం లింగారెడ్డి, యాదగిరి, సాజిద్, మహేందర్, అంజయ్యలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పార్కు చుట్టూ ఏర్పాటు చేస్తున్న మెష్ పనులను పరిశీలించారు. అలాగే కాలనీలోని చివరి లేన్‌లో నిలిచిపోతున్న నీటి సమస్యను కూడా పరిశీలించి, స్థానికుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.కాలనీ ప్రజలు పలు పౌర సమస్యలను మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా చెట్ల కొమ్మలను తొలగించడం, డ్రైనేజీ మురుగు కాలువల్లో ఏర్పడిన బ్లాకేజీలను తొలగించడం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని శాంతి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు ప్రశాంత్, విక్రమ్, కృష్ణ, శ్రవణ్, సత్యనారాయణ, మల్లేశం, రమేష్, కలావతి తదితరులు పాల్గొన్నారు.

# ఉషోదయ కాలనీలో ఘనంగా వనమహోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 25(ప్రజా జ్యోతి )** గాజులరామారం సర్కిల్ పరిధిలోని ఉషోదయ కాలనీ పార్కులో వనమహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీ యూబీడీ (ఏసీ యూ బి డి ) సుభద్రా దేవి ఇఫ్స్సు , గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ శ్రీ యూ .వెంకట్ రాములు , కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సతీష్ , డీడీ రమేష్ , మేనేజర్ విజయరాణి , డీఈ నిఖిల్ రెడ్డి మరియు లిటిల్ స్టార్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, కాలనీ వాసులు మరియు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# చిల్కూర్ ఎకో టెక్ పార్క్‌లో ఘనంగా వన మహోత్సవం

**100 మొక్కలు నాటిన మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సోనియా దర్శన్, కౌన్సిలర్స్**

**మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెరిగి ఆరోగ్యకరమైన వాతావరణం**

**మొయినాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు**



**మొయినాబాద్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిల్కూర్ ఎకో టెక్ పార్క్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అటవీ శాఖ అధికారి లక్ష్మణ్ ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి షాబాద్ సోనియా దర్శన్, వైస్ చైర్మన్ గరుగు రాజు, మున్సిపల్ కమిషనర్ జాకిర్ అహ్మద్, స్థానిక వార్డు కౌన్సిలర్లు పాల్గొని మొక్కలు నాటారు. మొత్తం 100 మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెరిగి, ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని సూచించారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించి, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని అన్నారు.

వన మహోత్సవంలో భాగంగా ఎకో టెక్ పార్క్‌లో 100 మొక్కలు నాటడం పట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సదువు శ్రీలత రాంచందర్, కల్లెంల జగపతి, గునుగుర్తి శిరీష కిరణ్, గౌర అనసూయ నరసింహ, ప్రియాంక రమేష్, నాయకులు గౌర యాదగిరి, కావలి శ్రావణ్, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# ఎస్ఐఆర్‌పై వార్డు సభలు.. పోలింగ్ కేంద్రాల వారీగా విచారణలు

**ఆదిభట్ల సర్కిల్--15 పరిధిలో 27 నుంచి సెప్టెంబర్ 12 వరకు నిర్వహణ**




**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)** ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఆదిభట్ల సర్కిల్--15 పరిధిలో ఈ నెల 27వ తేదీ నుంచి వార్డు సభలు, పోలింగ్ కేంద్రాల వారీగా విచారణలు నిర్వహించనున్నట్లు ఆదిభట్ల సర్కిల్-15 డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్, పరిధిలోని సంబంధిత వార్డు కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఆయా ప్రాంతాలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు), అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు వార్డు సభల్లో పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి సహకరించాలని అధికారులు కోరారు.

**పోలింగ్ కేంద్రాల వారీగా కేంద్రాలు**

కొంగరకలాన్ గ్రామానికి చెందిన 123 నుంచి 125 పోలింగ్ కేంద్రాలకు కొంగరకలాన్ వార్డు కార్యాలయంలో, ఆదిభట్ల 128 నుంచి 130 పోలింగ్ కేంద్రాలకు ఆదిభట్ల వార్డు కార్యాలయంలో విచారణలు నిర్వహించనున్నారు. బొంగ్లూర్ 131 నుంచి 132కు బొంగ్లూర్ వార్డు కార్యాలయం, పటేల్‌గూడ 133 నుంచి 135కు పటేల్‌గూడ వార్డు కార్యాలయం, మంగళ్‌పల్లి 136 నుంచి 137కు మంగళ్‌పల్లి వార్డు కార్యాలయం, రామదాస్‌పల్లి 138కు రామదాస్‌పల్లి వార్డు కార్యాలయంలో కార్యక్రమాలు జరుగుతాయి. రాగన్నగూడ 254 నుంచి 268, తుర్కయంజాల్ 241 నుంచి 254, కోహెడ 199 నుంచి 206, 208 నుంచి 210, మునగనూర్ 218 నుంచి 227, ఇంజాపూర్ 230 నుంచి 240, తొర్రూర్ 211 నుంచి 217, 228 నుంచి 229, కమ్మగూడ 269 నుంచి 279 పోలింగ్ కేంద్రాలకు సంబంధిత వార్డు కార్యాలయాల్లోనే వార్డు సభలు, హియరింగ్‌లు నిర్వహించనున్నారు.

**సెప్టెంబర్ 12 వరకు ప్రక్రియ**

నోటీసులు జారీ చేసిన కేసులకు నిర్ణయించిన తేదీల ప్రకారం విచారణలు చేపట్టి, ప్రతిరోజూ జరిగిన చర్యలు, నోటీసుల స్థితిగతులు, పురోగతికి సంబంధించిన వివరాలను నమోదు చేయనున్నారు. ఆగస్టు 27న ప్రారంభమయ్యే ఈ ప్రక్రియ సెప్టెంబర్ 12 వరకు కొనసాగుతుంది. ఆగస్టు 27, 29, 31 తేదీలతో పాటు సెప్టెంబర్ 1, 2, 3, 5, 7, 8, 9, 10, 11, 12 తేదీల్లో దశలవారీగా హియరింగ్‌లు, ప్రగతి సమీక్షలు నిర్వహించనున్నారు.

**ఓటరు జాబితాపై అవగాహన**

వార్డు సభల్లో డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో నమోదైన పేర్లను బీఎల్ఓలు చదివి వినిపించనున్నారు. జాబితాలో పేరు లేని అర్హులైన భారతీయ పౌరుల వివరాలను పరిశీలించనున్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే అర్హులైన పౌరులు ఫారం--6 ద్వారా నమోదు చేసుకునే విధానంపై అవగాహన కల్పించనున్నారు. ఓటరు జాబితాలో తప్పులు ఉన్నట్లయితే ఫారం--8 ద్వారా సవరణకు దరఖాస్తు చేసుకునే విధానాన్ని, అర్హత లేని వ్యక్తుల పేర్లు నమోదై ఉంటే ఫారం--7 ద్వారా అభ్యంతరం తెలిపే విధానాన్ని ప్రజలకు వివరించనున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లు, బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బీఎల్ఏలు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు వార్డు సభల్లో పాల్గొని అవసరమైన సమాచారాన్ని అందించాలని అధికారులు కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ఫొటోలు, కార్యక్రమ వివరాలు, నోటీసులు, విచారణల నమోదు, రోజువారీ పురోగతి తదితర రికార్డులను పద్ధతిగా భద్రపరచనున్నట్లు తెలిపారు. ఆదిభట్ల సర్కిల్--15 పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలని డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ సూచించారు.

# న్యూ శాంతి నగర్ కాలనీ లో విస్తృతంగా పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

**అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం**

**ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,ఆగస్టు25,ప్రజాజ్యోతి:** అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ శాంతి నగర్ కాలనీలో సమస్య లను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. మంగళవారం ఉప్పల్ డివిజన్లోని న్యూ శాంతి నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి న్యూ శాంతి నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకు వచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ని కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉందనే విషయాన్ని రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి వివరించారు.

న్యూ శాంతి నగర్ కాలనీ లో డ్రైనేజీ సమస్య,సీసీ రోడ్డు శాశ్వత పరిష్కారానికి అతిత్వరలో 97లక్షలతో నిధులతో పనులు ప్రారంభమవుతాయని రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు

న్యూ శాంతి నగర్ కాలనీలో సిసి రోడ్డు తోపాటు, డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లోఏఈ రాజ్ కుమార్,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేష్ గుప్తా, ఆంజనేయులు డివిజన్ అధ్యక్షులు ఈగ అంజనీయులు శ్రీనివాస్ తెల్కల మోహన్ రెడ్డి లింగంపల్లి రామకృష్ణ,సల్లా ప్రభాకర్ రెడ్డి,నర్సింహ్మా. బాస్కర ఏ,లక్ష్మణమూర్తి. జె సత్యం,రాఘవులు.ఏ జగ్గపతి గౌతమ్,వెంకటేష్,సతీష్,పి. శ్రీనివాస్ మహేష్ శ్రీను ఎస్ రవీష్,కె,శ్రీనివాస్ భవానీ,శారద పుష్పలత ,సబిత,రజినీ,రూప,లక్ష్మీ,,అనిత,లక్ష్మీ,రేణుక,బుచ్చమ్,కోమలారాణి,రాజమణి,లక్ష్మీ,అరుణమ్మ,యంబు,పుల్లమ్మ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



# ఆగస్టు 27 న ఉద్యోగ-- పెన్షనర్ల చలో ఇందిరాపార్క్ మహాధర్నా





మన ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ౧+జుజీూజ ఆధ్వర్యంలో ఆగస్టు 27న రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నా నిర్వహించబడుతుంది.

హైదరాబాద్ జిల్లాలోని వివిధ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు అందర్నీ కలిసి మరో ఉద్యమానికి రావాలని చెప్పి పిలుపునిచ్చిన. టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్. ఈరోజు మీద డిపార్ట్మెంట్లో ఐటిఐ మల్లెపల్లి క్యాంపస్. ఐ ఎన్ పి ఆర్ డిపార్ట్మెంట్. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్. ఆర్ అండ్ బి. ఆర్టిఏ ఖైరతాబాద్. వాటర్ వర్క్స్ చలో ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ కార్యక్రమంలో భాగంగా ప్రచార కార్యక్రమం

**మన ప్రధాన డిమాండ్లు:**

2వ =జను వెంటనే అమలు చేయాలి.

పెండింగ్‌లో ఉన్న 6 ణూ వెంటనే విడుదల చేయాలి.

రద్దు చేసి ూూను పునరుద్ధరించాలి.

నూతన జునూను సమర్థవంతంగా అమలు చేయాలి.

జుజీూజ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.

ఈ కార్యక్రమంలో ఏఉఏ అధ్యక్షుడు గండూరి వెంకటేశ్వర్లు. ఎంప్లాయ్మెంట్ డిపార్ట్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు౫. శ్రీనివాస్. భీమ్ సింగ్. పేరయ్య యాదవ్. గోపాల్ కృష్ణ. మహమ్మద్ అబ్దుల్ ఖాదర్. నిరంజన్ రెడ్డి. గౌతమ్. వెంకటరమణ. రవీందర్ కుమార్. తదితరులు పాల్గొన్నారుఅలాగే సంఘాల రాష్ట్ర నాయకులు హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగే రాష్ట్రస్థాయి మహాధర్నాలో పాల్గొని మన ఐక్యతను చాటాలని విజ్ఞప్తి.

ఐక్యంగా నిలబడదాం... ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం... మన హక్కులు మనమే సాధించుకుందాం.?

ఇట్లు,,

# పేదల ఆర్థికాభివృద్ధికి బ్యాంకులు చేయూతనివ్వాలి



**అల్వాల్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అంతాయిపల్లిలోని జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ బ్యాంకర్ల సమావేశానికి అల్వాల్ మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం సి. శివప్రసాద్, ఆర్బీఐ ఏజీఎం హేమలత, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ ఝాన్సీ రాణితో పాటు వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, వివిధ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేదలు, బలహీన వర్గాలకు బ్యాంకులు మరింత చేయూత అందించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలను సకాలంలో మంజూరు చేసి వారి ఆర్థికాభివృద్ధికి సహకరించాలని బ్యాంకర్లకు సూచించారు. జీరో బ్యాలెన్స్ ఖాతాల ఆధారంగా రుణాల విషయంలో ఎలాంటి అదనపు ఛార్జీలు విధించకుండా, లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర బలహీన వర్గాలకు వివిధ రుణ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ముద్ర, పీఎం విశ్వకర్మ, వంటి పథకాల ద్వారా యువత, మహిళలు, స్వయం ఉపాధి దారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా సంక్షేమం, సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, రుణాలపై లబ్ధిదారులకు ఉన్న సందేహాలను నేరుగా సంప్రదించి నివృత్తి చేయాలని బ్యాంకు అధికారులకు సూచించారు. బ్యాంకింగ్ సేవల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించగా, త్వరలో పూర్తి వివరాలు అందజేస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం, బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు.

# మదర్సా ప్రాంగణంలో శ్రమదానం





మిలాద్-ఉన్-నబీ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సేవా కార్యక్రమంబోయిన్‌పల్లి, ఆగస్టు 25 ప్రజా జ్యోతి: మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని 262వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఓల్డ్ బోయిన్‌పల్లిలోని మదర్సా-ఏ-దీనియత్ ప్రాంగణాన్ని జేసీబీ సహాయంతో శుభ్రం చేసి, చదును చేశారు. విద్యార్థులు, స్థానికులు సౌకర్యవంతంగా వినియోగించుకునేలా ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. అలాగే నిత్యావసరాల కోసం నీటి ట్యాంకర్‌ను ఏర్పాటు చేశారు. నదీమ్ పటేల్ సహకారంతో ఈ సదుపాయాన్ని కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. మదర్సా ప్రాంగణాన్ని శుభ్రం చేసి, విద్యార్థులు మరియు స్థానికులకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, నదీమ్ పటేల్‌లను స్థానికులు అభినందించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# పసుమాములలో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు



**అబ్దుల్లాపూర్‌మెట్టు, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్‌మెట్టు మండలం పసుమాముల గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి బోనాల జాతరను పురస్కరించుకొని యువ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఫలహారం బండి ఊరేగింపు ఈ జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయ పద్ధతుల్లో ఫలహారాలను అలంకరించి బండిపై ఏర్పాటు చేసి, భక్తుల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లారు. డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాలు, భక్తుల నినాదాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువత సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడంతో ఊరేగింపు కన్నులపండువగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి హాజరై ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా యువ చైతన్య యువజన సంఘం కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతి సంవత్సరం బోనాల జాతర సందర్భంగా ఫలహారం బండి ఊరేగింపును భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ గ్రామంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను కొనసాగిస్తున్న యువ చైతన్య యువజన సంఘం సభ్యులను ముఖ్య అతిథులు అభినందించారు. ఫలహారం బండి ఊరేగింపు కేవలం పండుగ కార్యక్రమం మాత్రమే కాకుండా గ్రామీణ సంస్కృతి, భక్తి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. అమ్మవారిపై భక్తితో తయారు చేసే ఫలహారాలను ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్లడం ద్వారా తరతరాలుగా వస్తున్న ఆచారాలను యువతకు పరిచయం చేయడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలుస్తోంది. పండుగ నిర్వహణలో యువ చైతన్య యువజన సంఘం సభ్యుల సమన్వయం, క్రమశిక్షణ, సేవాభావం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు ఊరేగింపు విజయవంతంగా సాగేందుకు సభ్యులు సమష్టిగా కృషి చేశారు. గ్రామంలోని ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ముందుండి నిర్వహిస్తూ యువతలో ఐక్యతను పెంపొందిస్తున్న యువ చైతన్య యువజన సంఘం సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యువజన సంఘం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై రాజకీయ పార్టీలకు అవగాహన

**చేవెళ్ల, ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. మంగళవారం చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటర్ల వివరాల్లో మార్పులు, అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, నోటీసుల జారీ తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఈ నెల 27న అన్ని గ్రామ పంచాయతీలు, వార్డుల పరిధిలో ప్రత్యేక గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రజల సమక్షంలో ఉంచి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉందో లేదో పరిశీలించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**2.73 లక్షల మంది ఓటర్లు**

చేవెళ్ల నియోజకవర్గంలో ఎస్ఐఆర్‌కు ముందు మొత్తం 2,73,889 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో పురుషులు 1,35,997 మంది, మహిళలు 1,37,880 మంది, ఇతరులు 12 మంది ఉన్నారు. ఎస్ఐఆర్ అనంతరం డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో 2,18,274 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో పురుషులు 1,08,833 మంది, మహిళలు 1,09,438 మంది, ఇతరులు ముగ్గురు ఉన్నారు. ఓటర్ల వివరాల్లో 51,076 డిస్క్రెపెన్సీలు గుర్తించగా, 7,039 నో-మ్యాపింగ్ ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 58,115 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు.

**గ్రామ సభల్లో వివరాలు**

ఈ నెల 27న నిర్వహించే గ్రామ సభలు, వార్డు సభల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు. బీఎల్వోలు తమ పరిధిలోని ఓటర్ల జాబితాలను అందుబాటులో ఉంచి, ప్రజలు పరిశీలించేలా చూడాలని ఆదేశించారు. ఓటర్ల పేర్ల చేర్పు, తొలగింపు, మార్పులు, అభ్యంతరాల కోసం ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరించారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండే అర్హులైన వారు ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

**ఆధారాలతోనే అభ్యంతరాలు**

నో-మ్యాపింగ్, డిస్క్రెపెన్సీ ఓటర్లకు సంబంధించి ఆధార్, పదో తరగతి మెమో, జనన ధ్రువీకరణ పత్రం, పాత ఓటరు గుర్తింపు కార్డు, ఎలక్టోరల్ రోల్ వివరాలు, రేషన్‌కార్డు/ఫ్యామిలీ రిజిస్టర్, నివాస ధ్రువీకరణ పత్రం వంటి ఆధారాలను పరిశీలించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి కేసును విడివిడిగా పరిశీలించి అర్హత ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎలాంటి అర్హత లేని వ్యక్తుల పేర్లను తొలగించడం, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చూడడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామ సభలు, వార్డు సభల్లో ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు.

# గణేష్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** సైబరాబాద్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సైబరాబాద్ పోలీసుల సమన్వయ సమావేశం. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా,సురక్షితంగా నిర్వహించేందుకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,పోలీసు అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఈ రోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించారు. సెప్టెంబర్ 14 నుంచి 25వ తేదీ వరకు 12 రోజుల పాటు జరగనున్న గణేష్ ఉత్సవాలకు సంబంధించి గత ఏడాది ఏర్పాట్లు, ఎదురైన సమస్యలు,ఈ ఏడాది చేపట్టాల్సిన భద్రతా, మౌలిక వసతుల ఏర్పాట్లపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గత ఏడాది సైబరాబాద్ పరిధిలో సుమారు 25,000 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో,ఈ ఏడాది కూడా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ఈ సమావేశంలో పోలీస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, హైడ్రా,ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ, జలమండలి, ఆర్టీసీ, టూరిజం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ...గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు, నిమజ్జన తేదీ వంటి వివరాలను నిర్వాహకులు ముందుగానే స్థానిక పోలీసులకు తెలియజేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ప్రదేశాల్లో విగ్రహాలు,మండపాలు ఏర్పాటు చేయరాదని తెలిపారు. ప్రతి గణేష్ మండపం వద్ద నిర్వాహకులు 24 గంటలు అందుబాటులో ఉండడంతో పాటు, అవసరమైన సీసీ కెమెరాలు, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా,సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన భద్రతా, అత్యవసర సేవలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. నిమజ్జన మార్గాల్లో రోడ్ల మరమ్మతులు, అడ్డంకుల తొలగింపు, బ్యారికేడింగ్, లైటింగ్, పార్కింగ్,తాగునీరు వంటి ఏర్పాట్లతో పాటు అవసరమైన చోట సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రజలు,గణేష్ మండప నిర్వాహకులు పోలీసులకు,ఇతర ప్రభుత్వ శాఖలకు పూర్తి సహకారం అందించి గణేష్ ఉత్సవాలను సురక్షితంగా,విజయవంతంగా నిర్వహించాలని సీపీ కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన మాట్లాడుతూ....సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు జోన్లకు చెందిన అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది సమావేశంలో పాల్గొని గణేష్ ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించినట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా,విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం జరిగే మార్గాలను ముందుగానే పరిశీలించి, ఆయా మార్గాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రధానంగా రోడ్లపై గుంతల మరమ్మతులు, లైటింగ్, డ్రైనేజీ సిల్టింగ్, అవసరమైన చోట జనరేటర్ల ఏర్పాటు, ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులను ప్రాధాన్యతగా చేపడతామని తెలిపారు. అలాగే,నిర్దేశిత ప్రాంతాల్లో తాత్కాలిక పారిశుద్ధ్య బృందాలను ఏర్పాటు చేసి పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ -- ట్రాఫిక్ సన్‌ప్రీత్ సింగ్, మాట్లాడుతూ...గణేష్ ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడతామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటారని చెప్పారు. భక్తుల రద్దీ,వాహనాల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చోట ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి, ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపడతామని తెలిపారు. సంబంధిత శాఖలు ముందుగానే తమ ఏర్పాట్లను పూర్తి చేస్తే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవాలను సజావుగా నిర్వహించవచ్చని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.... ఇంద్రేశం, ఇస్నాపూర్‌తో పాటు జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల్లో గత ఏడాది గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని,ఈ ఏడాది మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేస్తామని చెప్పారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవ రెడ్డి మాట్లాడుతూ....గణేష్ ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులు ఉత్సవాల నిర్వహణ కోసం ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు. గతంలో ఎదురైన సమస్యలను పరిష్కరించి, ఈ ఏడాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు గతంలో ఎదురైన సమస్యలు, అవసరమైన ఏర్పాట్లను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై శాఖల వారీగా సమన్వయం చేసుకుని,సకాలంలో చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.



అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు వారి శాఖ తరపున చేసే ఏర్పాటును వివరించారు,అలాగే ఉత్సవ కమిటీ వారు చెప్పిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని చెప్పారు.

ఈ సమావేశంలో సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్,జాయింట్ సీపీ ట్రాఫిక్ సన్‌ప్రీత్ సింగ్, సీఎంసీ కమిషనర్ సృజన,సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్, అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి సభ్యులు మహిపాల్ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి అధ్యక్షులు రాఘవ రెడ్డి,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి సెక్రటరీ శశిధర్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు రామరాజు, రమేష్, భాస్కర్, జీవన్ అదే విధంగా పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈద్ మిలాద్ ఉన్ నబి జూలూస్‌పై పోలీసు అధికారులతో సమావేశం

. శాంతియుతంగా జూలూస్ నిర్వహణకు భద్రతా ఏర్పాట్లపై చర్చ



**బోయిన్ పల్లి, ఆగస్టు 25 ప్రజా జ్యోతి:** ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నిర్వహించనున్న 1501 జూలూస్ కార్యక్రమం ఏర్పాట్లు, భద్రతా చర్యలపై పోలీసు ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. మల్కాజిగిరి డీసీపీ, బేగంపేట్ ఏసీపీ, తిరుమలగిరి ఏసీపీతో పాటు అల్వాల్, బోయిన్‌పల్లి, బేగంపేట్ పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూలూస్ నిర్వహించే మార్గం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. జూలూస్ ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సమావేశంలో సూచించారు.

# బొలారంలో భారీ చోరీ.. 24.5 తులాల బంగారం, 2 కిలోల వెండి మాయం

**అల్వాల్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** వివాహ వేడుకకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లిన, ఓ కుటుంబం ఇంటికి తిరిగి వచ్చేసరికి దొంగలు చేతివాటం చూపించారు. ఇంటి ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించిన గుర్తుతెలియని వ్యక్తులు బీరువాను ధ్వంసం చేసి సుమారు 24.5 తులాల బంగారు ఆభరణాలు, 2 కిలోల వెండి, రూ.10 వేల నగదును అపహరించారు. బాధితురాలు వి. శైలజ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 22న ఉదయం 7 నుంచి 7.30 గంటల మధ్య కుటుంబ సభ్యులతో కలిసి మెట్పల్లిలో జరిగిన వివాహ వేడుకకు వెళ్లారు. ఇంటికి తాళం వేసి వెళ్లిన వారు 25వ తేదీ అర్ధరాత్రి 12.45 గంటలకు తిరిగి వచ్చారు. ఇంటి ప్రధాన తలుపు గొళ్ళెం పగులగొట్టి ఉండటాన్ని గమనించి లోపలికి వెళ్లి పరిశీలించారు. బెడ్‌రూమ్‌లోని బీరువా రెండు డ్రాయర్లు కూడా పగులగొట్టి ఉండటంతో పాటు దుస్తులు, ఇతర వస్తువులు మంచంపై చిందరవందరగా కనిపించాయి. బీరువాలో భద్రపరిచిన సుమారు 24.5 తులాల బంగారు ఆభరణాలు, 2 కిలోల వెండి, రూ.10 వేల నగదు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు నిర్ధారించుకున్నారు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసి, దొంగలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇంటి పరిసరాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు చేపట్టినట్లు సమాచారం.

# బాధితునికి మరోసారి సీఎంఆర్‌ఎఫ్ సాయం ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్ పల్లి, ఆగస్టు 25 ప్రజా జ్యోతి:** ఈస్ట్ మారేడ్‌పల్లికి చెందిన జంగల్బోయ్ సంతోష్ నిమ్స్‌లో తీవ్రమైన అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఆయన వైద్య ఖర్చుల కోసం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చొరవతో సీఎంఆర్‌ఎఫ్ నుంచి అదనంగా రూ.లక్ష ఎల్.ఓ.సి. మంజూరైంది. గతంలో ఇదే లబ్ధిదారునికి రూ.2 లక్షల ఎల్.ఓ.సి. మంజూరైంది. మంగళవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ బాధితుడి కుటుంబ సభ్యులకు తాజా ఎల్.ఓ.సి. పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# యువ నేతకు దక్కిన అరుదైన గౌరవం

యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుండాల అనిల్ కుమార్ నియామకం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి కృతజ్ఞతలు తెలిపిన అనిల్ కుమార్





**కొత్తూరు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువనేత గుండాల అనిల్ కుమార్ షాద్నగర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగేందర్ , ఇన్చార్జి సంతోష్ గౌడ్ చేతుల మీదుగా అనిల్ కుమార్ కు ధ్రువీకరణ పత్రం అందజేశారు. తనపై నమ్మకంతో విశ్వాసంతో తనకు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం పట్ల కాంగ్రెస్ సీనియర్ నేతలకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పదవి కట్టబెట్టినందుకు తాను కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన గుండాల అనిల్ కుమార్ ను తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందెమోన్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత బుయ్యని వీరేందర్ గౌడ్,నందిగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ చారి, గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుండాల రాజేష్, మాణిక్యం, శ్రీనివాస్ సిద్దు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# కొండాకు రేవంత్ షాక్...





**వరంగల్ :** మంత్రి కొండా సురేఖకు సంబంధించిన రాష్ట్రంలో పరిణామాలు తీవ్ర ఆసక్తిని రేపుతున్నాయి. కొండా సురేఖకు చెందిన పర్యావరణ, అటవీ శాఖలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న అధికారుల డిప్యూటేషన్లను ప్రభుత్వం రద్దు చేసినట్లు తెలుస్తోంది. వారు పీసీసీఎఫ్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ నిర్ణయం మంత్రి కొండా సురేఖకు ముందస్తు సమాచారం లేకుండానే జరిగిందన్న ప్రచారం ఇప్పుడు సచివాలయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే మంత్రి కొండా సురేఖ వివాదం.. అటు ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారం రేపుతున్నవేళ.. మరో ఘటన జరిగింది. రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు సంబంధించిన శాఖలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అటవీ శాఖలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న పలువురు అధికారులు, ఉన్నతాధికారుల డిప్యూటేషన్లను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే మంత్రి కొండా సురేఖకు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఈ నిర్ణయం జరిగిందన్న ప్రచారం ఇప్పుడు ప్రభుత్వ వర్గాల్లో చర్చకు దారితీసింది.డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న అధికారులు వెంటనే పీసీసీఎఫ్ (ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్) కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయం వెనుక పరిపాలనా కారణాలే ఉన్నాయా లేక ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలతో దీనికి ఏమైనా సంబంధం ఉందా అనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో మొదలైంది.అటవీ శాఖలో వివిధ బాధ్యతల్లో డిప్యూటేషన్‌పై కొనసాగుతున్న పలువురు ఐఎఫ్ఎస్ అధికారులు, ఇతర ఉన్నతాధికారుల డిప్యూటేషన్లను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఆయా శాఖకు సంబంధించిన కీలక పరిపాలనా నిర్ణయాలు సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లడం ఆనవాయితీగా ఉంటుంది. అయితే.. తాజాగా అధికారుల డిప్యూటేషన్ రద్దు వ్యవహారంలో మంత్రి కొండా సురేఖకు ముందుగా సమాచారం ఇవ్వలేదన్న ప్రచారం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.అయితే అటవీ శాఖలో అధికారుల డిప్యూటేషన్లను ఎందుకు రద్దు చేశారు.. ఏయే అధికారులను వెనక్కి పంపిస్తున్నారు.. అటవీ శాఖలో తదుపరి ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయి అనే అంశాలపై అధికార వర్గాల్లో ముమ్మరంగా చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ నిర్ణయాన్ని పరిపాలనా చర్యల్లో భాగంగానే తీసుకున్నదా అన్నది స్పష్టత రావాల్సి ఉంది.మరోవైపు.. తన విదేశీ పర్యటన తర్వాత తాజాగా మీడియా సమావేశం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మితకు సంబంధించిన వివాదంపైస్పందించారు. ఈ వ్యవహారం కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ పరిధిలో ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పార్టీ అంతర్గత అంశాలపై తాను బహిరంగంగా మాట్లాడబోనని పేర్కొన్నారు. అధిష్ఠానం లేదా క్రమశిక్షణ కమిటీ తీసుకునే నిర్ణయాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కట్టుబడి ఉండాల్సిందేనని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.ఒకవైపు కొండా సురేఖ వ్యవహారంపై పార్టీ క్రమశిక్షణ కమిటీ పరిశీలన కొనసాగుతుండగా..మరోవైపు ఆమె నిర్వహిస్తున్న అటవీ శాఖలో డిప్యూటేషన్లు రద్దు కావడం రాజకీయంగా తీవ్ర ఆసక్తిని పెంచింది. ఈ రెండు పరిణామాలు ఒకే సమయంలో చోటుచేసుకోవడంతో తెలంగాణ కాంగ్రెస్‌లో దీనిపై విస్తృత చర్చ జరుగుతోంది. అయితే డిప్యూటేషన్ల రద్దు నిర్ణయాన్ని కొండా సురేఖ వ్యవహారంతో ముడిపెట్టడానికి అధికారికంగా ఎలాంటి ఆధారాలు కనిపించడం లేదు. పరిపాలనా అవసరాల నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

# తెలంగాణ పర్యాటక విజన్ 2047 కార్యాచరణ సిద్ధం

## 2047 నాటికీ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ ల ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి.




**జయశంకర్ భూపాలపల్లి :** తెలంగాణను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడంతో పాటు, 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడంలో పర్యాటక రంగాన్ని కీలక భాగస్వామిగా నిలపాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు.మంగళవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి పర్యాటక ప్రాంతాలు గుర్తింపు, విజన్ 2047 కార్యాచరణ అమలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఈ లక్ష్య సాధనలో భాగంగా రూపొందించిన తెలంగాణ టూరిజం విజన్ 2047' కార్యాచరణ ప్రణాళికలో పర్యాటకుల అనుభూతిని మెరుగుపరచడం, స్థానిక ప్రాంతాల ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన, మౌలిక వసతుల అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతులను మెరుగుపరచి, ఏడాది పొడవునా పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక ప్యాకేజీలను రూపొందించాలని తెలిపారు. హోమ్‌స్టేలు, డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్ల ద్వారా స్థానికులకు నైపుణ్య శిక్షణ, ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచనున్నట్లు తెలిపారు. ఏఐ ఆధారిత ఇటినరరీ ఇంజిన్, 'తెలంగాణ పాస్' డిజిటల్ వాలెట్, రియల్‌టైమ్ డేటా డ్యాష్‌బోర్డుల ద్వారా పర్యాటకులకు ఆధునిక డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, కళలు, సంప్రదాయాలను అంతర్జాతీయ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు బతుకమ్మ, బోనాలు, మేడారం జాతర వంటి ప్రత్యేక ఉత్సవాలను గ్లోబల్ ఈవెంట్లుగా అభివృద్ధి చేయాలన్నారు. ప్లాస్టిక్ రహిత, కార్బన్–న్యూట్రల్ పర్యాటక ప్రాంతాల అభివృద్ధితో పాటు ఆధునిక సాంకేతికతను వినియోగించి సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ చేపట్టాలని స్పష్టంచేశారు.రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ 100 వీకెండ్ గేట్‌వే గమ్యస్థానాలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి తెలిపారు. భూపాలపల్లి జిల్లాలోని పాండవులగుట్ట, ఘన్‌పూర్ గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ (కోటగుళ్లు), శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం, రెడ్డి గుడి, సావత్‌భద్ర ఆలయం, వేణుగోపాల స్వామి ఆలయం, ముడుగుల్ల దేవాలయం వంటి ప్రాంతాలను వారాంతపు పర్యాటక గమ్యస్థానాలుగా అభివృద్ధి చేసే అవకాశాలను ప్రణాళికలో గుర్తించామని తెలిపారు.ఈ ప్రాంతాలకు సమీపంలోని రామప్ప ఆలయం, రామప్ప సరస్సు, లక్నవరం సరస్సు, వేయి స్తంభాల ఆలయం, మైలారం గుహలు, ఘన్‌పూర్ సరస్సు, నైనపాక, కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, గట్టమ్మ ఆలయం, కాళేశ్వరం త్రికూట ఆలయ సముదాయం వంటి పర్యాటక ప్రాంతాలను అనుసంధానించడం ద్వారా సమగ్ర టూరిజం సర్క్యూట్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ప్రత్యేక పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో భాగంగాఆధ్యాత్మిక, చారిత్రక, పర్యావరణ, జలపాతాలు, సాంస్కృతిక అంశాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. యాదాద్రి, భద్రాచలం, వేములవాడ, రామప్ప, అలంపూర్, చార్మినార్, గోల్కొండ, కుంటాల జలపాతం, బౌద్ధ పర్యాటక ప్రాంతాలు ఇందులో కీలకంగా ఉన్నాయని వివరించారు.సురక్షితమైన పర్యాటకానికి ప్రోత్సాహంపర్యాటకుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ 'మహిళా మిత్ర' నెట్‌వర్క్, అత్యవసర పానిక్ బటన్లు, సీసీటీవీ నెట్‌వర్క్ వంటి సదుపాయాలను విస్తరించనున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో చార్మినార్ నుంచి గోల్కొండ వరకు 'హైదరాబాద్ ఆఫ్టర్ డార్క్ మైల్', నైట్ బజార్లు, ఫుడ్ ఫెస్టివల్స్ ద్వారా పర్యాటక వ్యవస్థను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు.ప్రజా భాగస్వామ్యం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, స్థానిక సంస్కృతి?సంప్రదాయాలను సమన్వయం చేస్తూ తెలంగాణను దేశంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా, అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడమే 'తెలంగాణ టూరిజం విజన్ 2047' ప్రధాన లక్ష్యమని ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేర్కొన్నారు. ఐడిఓసి కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, పర్యాటక అధికారి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

హెవీ వెహికల్స్ సిటీ బయట పార్క్ చేసేల చర్యలు తీసుకోవాలి

రహదారులపై ఎడ్జ్ లైన్స్ స్పష్టంగా కనిపించాలి

వెండింగ్ జోన్లకు స్థలాన్ని కేటాయించాలి వినాయక విగ్రహాలను విక్రయించేందుకు ప్రత్యేక ప్రదేశాల కేటాయింపునకు చర్యలు

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




**హనుమకొండ :** జిల్లా కలెక్టరేట్ లో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశం రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రోడ్లు, భవనాలు శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో రోడ్డు భద్రత సంబంధించి చేపట్టిన చర్యల గురించి ఆర్ అండ్ బి ఈఈ దేవిక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ... ప్రతీ వాహనదారులు రోడ్ భద్రత నియమాలను పాటించాలని తెలిపారు ప్రైవేట్ బస్సులు, టాక్సీ వాహనాలు రోడ్ల పక్కన నిలిపి ఉంచడం వలన ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, రంగలీలా మైదానం, హయగ్రీవాచారి మైదానంలో నిలిపేవిధంగా మున్సిపల్, కుడా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే తగు చర్యలు తీసుకోవాలన్నారు రహదారులపై హద్దులకు సంబంధించి లైన్ మార్కింగ్ స్పష్టంగా కనిపించే విధంగా ఉండాలన్నారు. వాహనాలను ఇష్టారీతిన పార్కింగ్ చేయకుండా నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, రహదారులపై విద్యుద్దీపాలు వెలిగేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు బాధితుల ప్రాణాలను కాపాడే ప్రయత్నంలో సమీప ఆసుపత్రులను గుర్తించి అక్కడికి తరలించే విధంగా అత్యవసర వాహనాల డ్రైవర్లకు, బ్లూ కోల్ట్స్ సిబ్బందికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నార ప్రమాదం జరిగిన ప్రదేశం నుండి త్వరగా క్షతగాత్రులను వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి హాస్పిటల్స్ కు తరలించేలా మ్యాపింగ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న హసన్ పర్తి చెరువు కట్ట వద్ద రహదారి వెడల్పు చేయడం జరిగిందని, రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేయాలని, పోతన నగర్ వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రోడ్డును ఆనుకుని హెవీ వెహికల్స్, ప్రైవేట్ బస్సులు, ఇతర వాహనాలు పార్కు చేసి ఉంటున్నాయని, దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలా కాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా.... సిటీ కి దూరంగా వాహనాలు పార్కు చేసే ప్రదేశాలను అధికారులు గుర్తించాలన్నారు. ప్రైవేట్ బస్సులు, వాహనాలు రోడ్డు పక్కన ఇష్టారీతిన నిలిపి ఉంచుతున్నారని, వాహన యజమానులతో అధికారులు మాట్లాడి ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో ఫుట్ పాత్ లను ఆక్రమించడంతో.... పాదాచారులకి ఇబ్బందులు తలెత్తుతున్నాయని,స్ట్రీట్ వెండర్స్ కోసం వెండింగ్ జోన్లు ఏర్పాటుకు స్థలాలను పరిశీలించాలని సూచించారు. స్ట్రీట్ వెండర్స్ ఎక్కడపడితే అక్కడ విక్రయాలు చేయకుండా, స్ట్రీట్ వెండింగ్ జోన్లలోనే విక్రయాలు చేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. స్ట్రీట్ వెండర్స్ కోసం వెండింగ్ జోన్లు ఏర్పాటు చేసేందుకు స్థలాలను గుర్తించాలన్నారు. గణపతి విగ్రహాలు ప్రధాన రహదారుల పక్కన కాకుండా ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఖాళీ మైదానంలో క్రయ విక్రయాలు చేసుకునేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించుకునే విధంగా అవగాహన కల్పించాలని, విగ్రహాల క్రయ విక్రయాలకు మున్సిపల్ శాఖ అధికారులు అనువైన ప్రదేశాలను గుర్తించాలని అన్నారు.

## సదాశివపేట వికారాబాద్ వెళ్లేప్రయాణికులకు ఏ లాంటి ఇబ్బంది లేదు

సర్పంచ్ నిర్మల ఉపేందర్ రెడ్డి




**మోమిన్ పెట్. ఆగస్టు 25 (ప్రజా జ్యోతి** )సదాశివపేట--వికారాబాద్ ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు రైల్వే నిర్వహణ పనులతో ప్రధాన రహదారి మూసివేత.. అండర్‌బ్రిడ్జి వద్ద నీటి నిల్వలు తొలగించిన సర్పంచ్ నిర్మల ఉపేందర్ రెడ్డి

రైల్వే నిర్వహణ పనుల కారణంగా సదాశివపేట--వికారాబాద్ ప్రధాన రహదారి తాత్కాలికంగా మూసివేయడంతో, సదాశివపేట నుంచి వికారాబాద్ వైపు ప్రయాణించే ప్రయాణికులు మల్లారెడ్డిగూడెం, కద్నర్ల గ్రామాల మీదుగా ఉన్న ప్రత్యామ్నాయ చిన్న రహదారులను వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈ మార్గాల్లో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. మల్లారెడ్డిగూడెం రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు మరింత ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన మల్లారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ నిర్మల ఉపేందర్ రెడ్డి వెంటనే స్పందించారు. అండర్‌బ్రిడ్జి వద్ద నిలిచిన నీటిని తొలగించి, వాహనాల రాకపోకలకు మార్గం సుగమం చేశారు. దీంతో సదాశివపేట నుంచి వికారాబాద్ వైపు, అలాగే పరిసర గ్రామాల నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఎంతో ఉపశమనం కలిగింది. ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే స్పందించిన సర్పంచ్ నిర్మల ఉపేందర్ రెడ్డి చర్యలను వికారాబాద్ డిపో మేనేజర్ నమ్రుత సర్పంచ్. ని అభినందించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం తమ బాధ్యత అని సర్పంచ్ నిర్మల ఉపేందర్ రెడ్డి తెలిపారు.

## ప్రజా సేవే లక్ష్యం -- అభివృద్ధే ధ్యేయం.. కౌన్సిలర్ అనేం సరిత ఆంజనేయులు

వార్డులో అభివృద్ధికి మరో ముందడుగు





**పరిగి, ఆగష్టు 25 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో బహార్ పేట్ పోచమ్మ టెంపుల్ నుంచి ఎస్సీ కాలనీ వరకు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వీధిదీపాల కోసం కొత్త విద్యుత్ లైన్ ను 14 వ వార్డు కౌన్సిలర్ అనేం సరితా ఆంజనేయులు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ కాలనీలో ఉన్న ప్రజలకు మెరుగైన వెలుతురు, భద్రత కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పరిగి ఏఈకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .
వీధిదీపాల కోసం కొత్త విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేసినందుకు కౌన్సిలర్ కు కాలనీవాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేం నర్సింలు, చిట్యాల శ్రీను,జగన్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఉద్యమంల వన మహోత్సవం

తాండూరు నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే





**తాండూరు ఆగస్టు 25 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణం లోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో తాండూరు ఫారెస్ట్ అధికారుల సమక్షంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.